quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే www.quicktodaynews.com తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 211 | బుధవారం, ఏప్రిల్ 24 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## కాంగ్రెస్ హయాంలో "హనుమాన్ చాలీసా" విన్నా నేరమే

- మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేది
- కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శలు



**టోంక్,క్విక్ టుడే న్యూస్ :** కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శల దాడిని పెంచారు. రాజస్థాన్ టోంక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఒకరు తమ మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేదని అన్నారు. ఆ పార్టీ హయాంలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరమే అని ఆరోపించారు. దేశం మొత్తం హనుమాన్ జయంతి జరుపుకుంటున్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రాజస్థాన్ బన్స్వారా ర్యాలీలో 'సంపదని పంచడం'పై తాను చేసిన వ్యాఖ్యల్ని ప్రధాని మోడీ మరోసారి ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్, ఇండియా కూటమికి కోపం తెప్పించాయని, వారు ప్రతీచోట నరేంద్రమోడీని విమర్శించడం ప్రారంభించారని అన్నారు. బెంగళూర్‌లో ఇటీవల ఓ షాప్ కీపర్ హనుమాన్ చాలీసా వింటున్న క్రమంలో మరో వర్గానికి చెందిన యువకులు తీవ్రంగా కొట్టారు. దీనిని ప్రస్తావిస్తూ ప్రధాని మాట్లాడారు. " ఒక పేదవాడు తన చిన్న దుకాణంలో హనుమాన్ చాలీసా వింటూ కూర్చున్నాడు. అతడిని రక్తం కారేలా కొట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్

మిగతా 2లో...



## కొండగట్టులో వైభవంగా హనుమాన్ జయంతి

- కిక్కిరిసిన కొండగట్టు పుణ్యక్షేత్రం



**కొండగట్టు,క్విక్ టుడే న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే స్వామి వారికి ఆలయ అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీక్షాపరులు స్వామి సన్నిధిలో దీక్షా విరమణ చేస్తున్నారు. భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. అర్ధరాత్రి నుంచి సుమారు 50 వేల మంది దీక్షాపరులు అంజన్నను దర్శించుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. నిన్న ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు రేపటితో ముగియనున్నాయి. రేపు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ఆలయ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కొండగట్టుకు మాల విరమణ కోసం హనుమాన్ భక్తులు వేలాదిగా తరలివస్తుండటంతో స్వామి వారి దర్శనానికి

మిగతా 2లో...

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

- 30న విడుదల కానున్న టెన్త్ ఫలితాలు
- తెలంగాణ విద్యాశాఖ వెల్లడి



**హైదరాబాద్,క్విక్ టుడే న్యూస్ :** తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలను ఈ నెల 30న మంగళవారం విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేస్తారు. ఈ మేరకు ఎస్ఎస్ సీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385

మిగతా 2లో...

## నేటినుంచి కెసిఆర్ బస్సుయాత్ర

- బస్సుకు తెలంగాణ భవన్‌లో పూజలు

**హైదరాబాద్,క్విక్ టుడే న్యూస్ :** బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖ ర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ యాత్ర కొనసాగించబోయే బస్సుకు తెలంగాణ భవన్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. బుధవారం 24 నుంచి వరుసగా 17 రోజుల పాటు సాగే ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది. మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల



గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను

మిగతా 2లో...

## కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ముఖ్యమంత్రినయ్యా

- బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు
- కుట్రలు చేస్తున్నాయి
- 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగింది
- కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

**కొడంగల్,క్విక్ టుడే న్యూస్ :** శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరి



మితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు. బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు

మిగతా 2లో...

## విద్యార్థులకు నేటి నుంచి వేసవి సెలవులు

- జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం



వివరాలు 2లో

## కేజ్రీవాల్,కవితలకు మరో 14 రోజుల రిమాండ్

- కవిత కేసుపై నేడు మరోమారు విచారణ





**న్యూఢిల్లీ,క్విక్ టుడే న్యూస్ :** దిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 2021-22 నాటి దిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ గత నెలలో ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్‌ను వేర్వేరు తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని, సెక్షన్ 19కి అనుగుణంగా జరిగినట్లు ఈడీ తరఫు

మిగతా 2లో...

## దేశ వ్యాప్తంగా మండిపోతున్న ఎండలు



వివరాలు 2లో

(మొదటి పేజీ తరువాయి)

## కాంగ్రెస్ హయాంలో "హనుమాన్ చాలీసా" విన్నా నేరమే

ప్రభుత్వాన్ని నడుపుతోంది." అని అన్నారు. "అయోధ్య రామ మందిర ఆహ్వానాన్ని తిరస్కరించారు కాబట్టి, వారి సహాయకులు, అనుచరులు హనుమాన్ చాలీసా వింటున్న ప్రజల్ని సులభం కొట్టవవచ్చు." అని చెప్పారు. మీ సంపదను లాక్కుని ఎంపికైన వ్యక్తులకు పంచేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందనే సత్యం దేశం ముందుందని చెప్పారు. "రెండు మూడు రోజుల క్రితం, నేను కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలరు, బుజ్జగింపు రాజకీయాలను బయటపెట్టాను. ఇది కాంగ్రెస్, ఇండియా కూటమిని కోపం తెప్పించింది. వారు ప్రతీ చోట ప్రధాని మోడీని దుర్వినియోగం చేయడం ప్రారంభించారు. నిజాలకు కాంగ్రెస్ ఎందుకు భయపడుతోంది..?" అని ప్రధాని మోడీ అన్నారు. తాను చేసిన 90 సెకన్ల ప్రచారం కాంగ్రెస్‌లో భయనాన్ని పెంచిందని అన్నారు. మీ ఆస్తుల్ని లాక్కుని ప్రత్యేక వ్యక్తులకు పంచడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందనే సత్యాన్ని చెప్పానని అన్నారు. చివకు వారు మన తల్లులు, సోదరీమణుల బంగారాన్ని, మంగళసూత్రాలను కూడా వదిలిపెట్టబోరని నిన్న అన్నారు. ప్రజల సంపదపై సర్వే చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో రాసి ఉందని, సంపదపై ఎక్స్‌రే చేస్తామని కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రసంగంలో చెప్పారని, మోడీ రహస్యాన్ని బయటపెట్టడానే మీ రహస్య ఎజెండా బయటపడిందని మీరు భయపడుతున్నారని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒకరి విశ్వాసాన్ని అనుసరించడం కష్టమని ప్రధాని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరంగా మారిందని ఆయన అన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మన సైనికులకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలు జరిగేది కాదని నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే దేశంలో ఎక్కడో ఒక చోట బాంబు పేలుళ్లు జరిగేవన్నారు. రాజస్థాన్ లో వరుస పేలుళ్ల నిందితులను కాంగ్రెస్ కాపాడి పాపానికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే అవినీతికి కొత్త మార్గాలను అన్వేషిస్తుంది.. కాంగ్రెస్ హయాంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు రాజస్థాన్ నెంబర్-1 స్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. అలాగే, తనకు దేశ ప్రజలందరి ప్రేమ, ఆశీస్సులు, ఉత్సాహం లభించాయని ప్రధాని మోడీ చెప్పారు. ఈ రోజు హనుమాన్ జయంతి శుభ సందర్భంగా.. ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని నరేంద్ర మోడీ వెల్లడించారు.కాగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను విచ్ఛిన్నం చేసి వారి ప్రత్యేక ఓటుకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుకున్నారని ప్రధాని మోడీ తెలిపారు. అయితే, రాజ్యాంగం దానికి పూర్తిగా వ్యతిరేకం అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు బాబా సాహెబ్ అంబేడ్కర్ కల్పించిన రిజర్వేషన్ హక్కును మత ప్రాతిపదికన ముస్లింలకు ఇవ్వాలని ఇండియా కూటమి కోరుతుంది.. కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలకు.. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు రిజర్వేషన్లు రద్దు చేయడం గానీ, మతం ఆధారంగా విభజించడం గానీ కుదరదు అని ప్రధాని మోడీ తెలిపారు.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు. ఏప్రిల్ 3 నుంచి జవాబు పత్రాల స్పాట్ వాల్యూయేషన్ పక్రియ మొదలైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తైంది. రాష్ట్రంలో 11 జిల్లాల్లోని 19 కేంద్రాల్లో ఈ వ్యాల్యూయేషన్ పక్రియ చేపట్టారు. అయితే.. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు తొందరగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అలాగే.. ఫలితాలు కూడా కొంత ముందుగానే విడుదల చేస్తున్నారు. అటు, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఇంటర్ విద్యా మండలి కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయనున్నట్లు ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి శ్రుతి ఓజా తెలిపారు. ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు దాదాపు 9,80,978 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో.. 4,78,527 మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా.. 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఇక ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం 48,277 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 46,542 మంది విద్యార్థులు ఉన్నారు.

## దేశ వ్యాప్తంగా మండిపోతున్న ఎండలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్23:** దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. బయటకు రావాలంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా మరికొన్ని హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే ఐదు రోజుల్లో దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఎండతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. ప్రధానంగా పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార?ండ్, బీహార్‌లోని పలు ప్రాంతాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించింది. ఇక గాలిలో అధిక తేమ కారణంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్నాటక, గోవా, కేరళ, పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించింది. ఏప్రిల్ 23 తేదీలో తూర్పు మధ్యప్రదేశ్‌లో రాత్రి ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. అయితే రాత్రి పూట ఉష్ణోగ్రత ప్రమాదకరమని.. శరీరం చల్లబడేందుకు అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం ఉందని ఐఎండీ చెప్పింది. సాధారణంగా నాలుగు నుంచి ఎనిమిది రోజులతో పోలిస్తే మొత్తం ఏప్రిల్-జూన్ కాలంలో 10 నుంచి 20 రోజుల పాటు వేడిగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 6.4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నప్పుడు తీవ్రమైన వేడి తరంగాలు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, విదర్భ, మరత్వాడా, బీహార్, జార?ండ్‌లలో ఎక్కువ వేడి తరంగాలు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది.

## విద్యార్థులకు నేటి నుంచి వేసవి సెలవులు

### జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం

**హైదరాబాద్,ఏప్రిల్ 23:** తెలంగాణలో నేటి నుంచి అంటే ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. దీంతో.. వేసవి సెలవులను హాయిగా ఎంజాయ్ చేసేందుకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. 50 రోజుల పాటు ఎంజాయ్ చేసేందుకు ప్లాన్ వేసుకున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో వన్ డే స్కూల్స్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే%ఞా% తెలంగాణలో మార్చి 15 నుంచి హాఫ్ డే స్కూల్స్ ప్రారంభంకాగా నేటితో ముగియనున్నాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు రేపటి నుంచి (ఏప్రిల్ 24 నుంచి) జూన్ 11 వరకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు నిన్న అంటే సోమవారం జరగింది. పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ఆన్ లైన్ ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చారు. రేపటి నుంచి (ఏప్రిల్ 24 నుండి) జూన్ 11 వరకు విద్యార్థులకు దాదాపు 50 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఆ తర్వాత జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. ఈ మేరకు అధికారులు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.ఇంటర్ కాలేజీల విషయానికొస్తే.. ఇంటర్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మార్చి 30 నుంచి కాలేజీలకు సెలవులు ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుండి మే 31 వరకు ఉంటాయి. అంటే వారు సుమారు రెండు నెలల పాటు సెలవులను ఆనందిస్తారు. జూన్ 1న కాలేజీలు పునఃప్రారంభమవుతాయి.ఏపీలో కూడా ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి.

## కొండగట్టులో వైభవంగా హనుమాన్ జయంతి

రెండు గంటల సమయం పడుతోంది. కొండగట్టు రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన హనుమాన్ దేవాలయం కావడంతో చుట్టు ప్రక్కల రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. శ్రీ రామ జయరామ జయ జయ రామ నామ స్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వేకువ జాము నుండి కోనేటిలో స్నానాలు ఆచరిస్తున్నారు. నేడు చైత్ర పౌర్ణమితో పాటు స్వామికి ఇష్టమైన మంగళవారం కావడంతో పంచామృత అభిషేకం, సహస్ర నాగావళి దళార్చన పూజలు చేస్తున్నారు.

## నేటినుంచి కెసిఆర్ బస్సుయాత్ర


ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజకవర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

## శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారు

ఎంతో అన్యాయం జరిగందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్-నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకుంది డీకే అరుణ అని అన్నారు. తనకు డీకే అరుణపై కోపం లేదని తెలిపారు. శత్రువు చేతిలో సురకత్తివై డీకే అరుణ పాలమూరు కడుపును పొడుస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేదని సీఎం రేవంత్ రెడ్డి డీకే అరుణపై విమర్శల వర్షం గుప్పించారు. పాలమూరు మీద సవతి ప్రేమ చూపించిన కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కమీషన్ల కోసం వాడుకున్నారని ఫైర్ అయ్యారు. ఐదేళ్లు తనకు అండగా ఉండండి వందేళ్ల అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేశామని.. పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సవాల్ విసిరారు.

## కేజ్రీవాల్,కవితలకు మరో 14 రోజుల రిమాండ్

న్యాయవాది వివరించారు. కవితను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 సెప్టెంబర్ 26న ఈడీ తదుపరి 10 రోజులు సమన్లు ఇవ్వబోమని అండర్ టేకింగ్ ఇచ్చింది. మార్చి 15న సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్టు చేశాం. తనపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను మార్చి 19న ఆమె ఉపసంహరించుకున్నారు. కవితకు వ్యతిరేకంగా శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ వాంగ్మూలాలు ఇచ్చారు. కవితను సూర్యాస్తమయం లోపే అదుపులోకి తీసుకున్నాం. కవిత అరెస్టు సాయంత్రం 5.20గంటలకు జరిగింది.కవిత అరెస్టు రోజు హైదరాబాద్‌లో సూర్యాస్తమయం సాయంత్రం 6.26గంటలకు అయ్యింది. ఇండోస్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పి÷-లళై ఉన్నారు. అరెస్టుకు గల కారణాలు చెప్పి కవిత సంతకం తీసుకున్నాం. అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టులో హాజరుపరిచాం. సౌత్‌గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు' అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఈడీ వాదనలు పూర్తయిన తర్వాత కవిత తరఫు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .. ఇప్పట్లో జైలునుంచి బయటికి వచ్చే పరిస్థితులు మాత్రం అస్సలు కనిపించట్లేదు. జైలు నుంచి బయటికి రావడానికి బెయిల్ కోసం కవిత చేస్తున్న విశ్వప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయ్.! ఎందుకంటే.. ఈ కేసులో కవిత పాత్ర కీలకంగా ఉందని.. ఈడీ, సీబీఐ బలమైన ఆధారాలు చూపిస్తుండటంతో కోర్టుల్లో వరుస షాక్‌లు తగులుతున్నాయి. మంగళవారం నాటితో సీబీఐ, ఈడీ కస్టడీ ముగియడంతో.. ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచి.. మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరగా కోర్టు అనుమతిచ్చింది. మే-7 తారీఖు వరకు కవిత కస్టడీలోనే ఉండనున్నారు. కోర్టు ఆదేశాల మేరకు కవితను మళ్లీ తీహార్ జైలుకు సీబీఐ అధికారులు తరలించారు. కాగా.. ఈసారి కవిత విషయంలో ఎలాంటి కొత్త విషయాలను ఈడీ, సీబీఐ అధికారులు జతచేయలేదు. మరోవైపు.. కవిత కస్టడీ అవసరం లేదంటూ ఆమె తరపు లాయర్ వాదించినప్పటికీ.. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపై ప్రభావం ఉంటుందని కాబట్టి మళ్లీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ న్యాయవాది కోరారు. ఈ వాదనల అనంతరం కేసు దర్యాప్తు పురోగతిని ఈడీ అధికారులు కోర్టుకు అందజేశారు. 60 రోజుల్లో కవిత అరెస్ట్‌పై త్వరలోనే చార్జిషీట్ సమర్పిస్తామని కోర్టుకు ఈడీ తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజునుంచి ఆరోపిస్తున్నారన్న విషయాన్ని మరోసారి కవిత లాయర్ కోర్టుకు వివరించారు. ఈడీ, సీబీఐ అధికారులు చెప్పినవే చెబుతూ చెబుతున్నారని.. కొత్త చెప్పిందేమీ లేదని కవిత లాయర్ న్యాయ మూర్తికి చెప్పారు. ఇలా ఇరువురి వాదనలు విన్న తర్వాత కవితను కస్టడీ ఇవ్వడం జరిగింది. కవిత తరపున న్యాయవాది నితేష్ రానా వాదనలు వినిపించగా... ఈడీ తరపున లాయర్ జోయబ్ హుస్సేన్ వినిపించారు. ఈడీ వాదనల అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు బుధవారం వాయిదా వేసింది. రేపు కూడా వాదనలు కొనసాగనున్నాయి. ఈడీ వాదనల అనంతరం కవిత తరపు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ ఉపసంహరించుకున్నారంటేనే అర్థం అవుతుంది.. అరెస్ట్ చట్ట విరుద్ధంగా జరిగిందని. కవితకు వ్యతిరేకంగా శరత్, మాగుంట, శ్రీనివాసులు రెడ్డి రాఘవ,బుచ్చిబాబు వాంగ్మూలాలు ఇచ్చారు. మాగుంట శ్రీనివాస్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా కవితను అరెస్ట్ చేశాము. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరుణ్ పిళ్ళై కవిత బినామీగా వ్యవహరించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇవ్వొద్దు. అరెస్ట్‌కు గల కారణాలపై కవిత సంతకం తీసుకున్నాం. గంటల్లో కవితను కోర్టు ముందు హాజరుపరిచాం. కవితను అరెస్ట్ చేయమని ఎలాంటి అండర్ టేకింగ్ ఇవ్వలేదు. కవిత అరెస్ట్ సందర్భంగా ట్రాన్సిట్ ఆర్డర్ అవసరం లేదు. ఈడీ జాతీయ దర్యాప్తు సంస్థ దీనికి దేశమంతా పరిధి ఉంది. పీఎంఎల్ఏ చట్టం కనుక అరెస్ట్‌కు ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదు. ఇండో స్పిరిట్స్ కంపెనీలో కవిత బినామిగా అరుణ్ పిళ్ళై ఉన్నారు. ఇండో స్పిరిట్స్‌లో కవితకు 32 శాతం వాటా ఉంది. సౌత్ గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామిగా ఉన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# కాంగ్రెస్ పై నమ్మకం పోయింది

## మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారంగా మంగళవారం మేడిపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ నగర నూతన అధ్యక్షుడిగా బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాయమాటలతో ఇచ్చిన 6 గ్యారెంటీలు 4 నెలలకే ఆవిరైపోరాడంతో ప్రజలు అయోమయంలో పడ్డారన్నారు. గత ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధులకు, వికలాంగులకు పింఛన్, కేసిఆర్ కిట్,ఐ.టీ, పారిశ్రామిక రంగాలలో గణనీయ అభివృద్ధి,మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతో ఇంటింటికి మంచి నీరు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు మేయర్ జక్క వెంకట్ రెడ్డిమాట్లాడుతూ...రేపు 24న జరిగే మల్కాజ్గిరి ఎం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనబోతున్నందున కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని బలోపేతం చేయడంలో అందరిని కలుపుకొని కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, బండి సతీష్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,పైళ్ల ప్రభాకర్ రెడ్డి మల్లం వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు,మహిళలు,పార్టీశ్రేణులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి





**పీర్జాదిగూడ :** పీర్జాదిగూడ మున్సిపాలిటీ 18 వార్డ్ లో గల శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో నేడు హనుమాన్ జయంతి సందర్భంగా పలు కాలనీ ప్రజలు హనుమాన్ జయంతిని చాలా భక్తిశ్రద్ధలతో పిండి వంటలతో ధూప దీప నైవేద్యాలతో పూజలు జరిపించి తమ ఆనందాన్ని భక్తిని చాటుకున్నారు. ముఖ్య అతిథి స్థానిక కార్పొరేటర్ కుర్ర షాలిని శ్రీకాంత్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఇతర కాలనీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణేష్ నేత దిబ్బి శ్రీను బాలకృష్ణ తివారి మధుసూదన్ గౌడ్ యాదయ్య తదితరులు పూజల అనంతరం గౌరవ కార్పొరేటర్ గారికి స్పెషల్ గా ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రశాంతంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**- రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్**





**హైదరాబాద్, క్విక్ టుడే న్యూస్ :** రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తులు ప్రశాంతంగా, శాంతియుతంగా జరుపుకోవాలని కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ గారు పేర్కొన్నారు. సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ దగ్గర జరుగుతున్న ఊరేగింపును కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఊరేగింపుల సమయంలో ఎటువంటి ఇబ్బందులూ శాంతి భద్రతల సమస్యలూ తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మతసామరస్యానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## దాతల కోసం ఎదురుచూపు



**చెన్నూర్, ఏప్రిల్ 23. క్విక్ టుడే న్యూస్:** మంచిర్యాల జిల్లా. చెన్నూరు మండలం. వెంకంపేట గ్రామానికి చెందిన. జాడి తిరుపతి, లక్ష్మీ గార్ల కూతురు. జాడి శ్రీవాణి గత పది రోజులుగా కిడ్నీ సమస్యతో కరీంనగర్ కెల్విన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబమైన వారికి ఇప్పటివరకు ఐదు లక్షల వరకు ఖర్చు అయినది. ఇక ఖర్చు పెట్టే అంత స్తోమత లేక ఆర్థిక సహాయార్థం మనవి చేయుచున్నారు. దయనీయులు ముందుకు వచ్చి ఎంతో కొంత సహాయం చేయవలసిందిగా కుటుంబ సభ్యులు కోరుతున్నారు. దయచేసి సహాయం చేయగలరు. వివరాలకు ఫోన్ నెంబర్లు 62818 40335, 90146 48306 లను సంప్రదించగలరు.

## శృతిలయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది విశిష్ట పురస్కారాలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 23. (క్విక్ టుడే ) :** హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతిలో సిల్ వెల్ కార్పొరేషన్– శృతి లయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది విశిష్ట పురస్కారాలు కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి విజయదుర్గ ,నందిరాజు రాధాకృష్ణ , కాసుల ప్రతాప్ , తాడి ప్రకాష్, పున్నా కృష్ణా మూర్తి, ఆర్ కమలహాసన్ గార్లకు పాత్రికేయ శిరోమణి పుష్కరాలు అలాగే చెబోలు గీతాంజలి, ఖాజా విరహత్ అలీ , పారుపల్లి శ్రీధర్, గురునాథ్ సర్వసిద్ది , మెహక్ మూర్తి , కె రమేష్ చంద్ర గార్లకు ఉత్తమ పాత్రికేయ ఉగాది పురస్కారాలు అందజేశారు.

## 25వ విడత భగవద్గీత గ్రంథాలు ఉచిత పంపిణీ

**– సీతారాముల కళ్యాణం అత్యంత వై భవోపేతం**



**నల్లగొండ. ఏప్రిల్ 23. (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా.నార్కట్పల్లి మండలం శ్రీ స్వర్ణగిరిలోని శ్రీపట్టాభి రామచంద్ర స్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవవోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు హిందూ ఫౌండేషన్ వారి భగవద్గీత గ్రంథములు, గీత మాలికలు ఉచితంగా పంపిణీ చేసారు. హిందూ ఫౌండేషన్ చైర్మన్ రమేష్ నేత మాట్లాడుతూ ధర్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఉంద్రా లింగారెడ్డి హిందూ ఫౌండేషన్ సభ్యులు చెరుపల్లి రఘుపతి కంభంపాటి నగేష్, జిల్లా కన్వీనర్ గంజి భవాని రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజు 8 మంది నామినేషన్లు దాఖలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 23. (క్విక్ టుడే ) :** లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 5 వ రోజైన మంగళవారం నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం (8) మంది అభ్యర్థులు (9) సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. వీరిలో ఇద్దరు రాజకీయ పార్టీ అభ్యర్థులు కాగా, మిగిలిన ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు నల్లగొండ లోక్ సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన వెల్లడించారు . బి ఆర్ ఎస్ పార్టీ తరపున కంచర్ల కృష్ణారెడ్డి (2) సెట్లు నామినేషన్ దాఖలు చేయగా,ఎస్ జె పి( సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా) తరపున సుంకర లింగయ్య ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థులుగా అఖిల్ సంపంగి (1) సెట్, రేళ్ళ పెద్ద నరసింహారావు (1) సెట్, సుంకరి రమేష్ (1) సెట్, అబ్దుల్ మాలిక్ (1) సెట్, కిన్నెర యాదయ్య (1) సెట్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు (1) సెట్ నామినేషన్లు దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థుల్లో కిన్నెర యాదయ్య ఈ నెల 19న ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసి, తిరిగి మంగళవారం మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.నల్గొండ లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన నామినేషన్లను స్వీకరించారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 23. (క్విక్ టుడే ) :** నల్లగొండ మండలం చెన్నుగూడెం, దమ్మన్నగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి మంత్రి హస్తం కండువాలకు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ,నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీటీసీ జాకిర తాజాయుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి సైదులు, సీనియర్ నాయకులు సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాకేష్, కొండల్, శ్రీను, దుబ్బాక ప్రవీణ్,కిషన్,శంకర్, ఈర్ల స్వామి, ఆరెళ్ళ సైదులు, నక్క నరసింహా, ఈర్ల నరేష్, కే.శంకర్ తదితరులు ఉన్నారు.



## గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందనలు

**ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరి కృష్ణ**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 23. (క్విక్ టుడే) :** రామన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. దీంతో వీరిని మంగళవారము ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క రామన్నపేట ప్రాథమిక పాఠశాలలో 14 మంది గురుకుల పరీక్ష వ్రాయగా అందులో 10మంది విద్యార్థులకు గురుకులంలో సీట్లు సాధించారు.ఎలాంటి కోచింగ్ లేకుండా ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్యర్యంలో ఇచ్చిన స్టడీ మెటీరియల్ తో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పరీక్షలు రాసి సీటు సాధించడం అభినందనీయం అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకుల విద్య వరమని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జి.అడమ్మ,పి.భార్గవి, సంస్థ సభ్యులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నల్లగొండ పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం

**గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష**
**పూటకో మాట మార్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ**
**రుణమాఫీ పేరుతో**
**అన్నదాతలను నిలువునా మోసం**
**మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే**
**గుంటకండ్ల జగదీష్ రెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 23. (క్విక్ టుడే) :** నల్లగొండ పార్లమెంట్లో గులాబీ జెండా ఎగరేస్తామని ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తుందని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఎమ్ పి అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి నామినేషన్ సందర్భంగా స్థానిక లక్ష్మీ గార్డెన్ నుండి కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ దాసరి చందనకు నామినేషన్ పత్రాలనుఅం దజేశా రు.అనంతరం నల్గొండ



కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడా రు.గులాబీ జెండానే తెలంగాణ కు శ్రీరామ రక్ష అన్నారు. పూటకో మాట మార్చే పార్టీ కాంగ్రెస్ అని ప్రజలకు అర్థం అయి ంది అన్నారు. రుణమాఫీ పై మాట మార్చారు అన్నారు. అన్నదా తలను నిలువునా మోసం చేసింది కాంగ్రెస్...అని విమర్శించారు. సీఎం రేవంత్ భూతులు తిడుతూ, అబద్ధాలు ఆడుతూ, కాలం వెళ్లబుచ్చుతూన్నడు అని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి రుణమాఫీకి అంతా తొందర ఎందుకు అని అంటున్నాడు...టై ఏముంది కదా అంటున్నాడు అని అన్నాడు. కాంగ్రెస్ విఅన్ని అబద్దాలే ఇక్కడున్నా ఓ జిల్లా మంత్రి రైతు బంధు అడిగితే చెప్పుతో కొడతా అని అంటున్నాడు. వాన్నె చెప్పుతో కొట్టేందుకు రైతులు రెడి గా వున్నరు అని ఘాటుగా విమర్శించారు.

**నీళ్లు ఇవ్వలేని దద్దమ్మలు ఈ మంత్రులు..**

రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తోంది గులాబీ జెండా. కేసీఆర్ కి మాత్రమే ఓటు అడిగే హక్కు ఉంది..అన్నారు. పదవుల కోసం నోరు ముసుకున్న నాయకులు కాంగ్రెస్ వాళ్లు. కాంగ్రెస్ వాళ్ళను తన్ని తరిమేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అన్నారు. సాగర్ నీళ్లను దోచుకుపోతుంటే మంత్రులు టైపాస్ చేస్తున్నారు అన్నారు.కనీస సోయి లేకుండా వ్యవహరిస్తున్నారు... సాగర్ డ్యామ్ మీదకు పోయే దమ్ము వీళ్లకు లేదు అన్నారు.రేపు రేవంత్ రెడ్డి జిల్లా కు వచ్చి వీటి అన్నిటిపై సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగ యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్,కంచర్ల భూ పాల్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్,నాయకులు చకిలం అనిల్ కుమార్, కటికం సత్తయ్య గౌడ్, బక్క పిచ్చయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్య శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు మాజీ సర్పంచులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



కెసిఆర్ బస్సు యాత్ర కాదు కదా.. మోకాల్లా యాత్ర చేసిన

# భువనగిరి, నల్లగొండలో డిపాజిట్ దక్కదు

**లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితకు బెయిల్ దొరకదు**
**త్వరలో తండ్రీ కొడుకులు కూడా**
**జైలుకు వెళ్లడం ఖాయం**
**రాష్ట్రంలో బిజెపి, టీఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లింది**
**రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి**
**కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 23. (క్విక్ టుడే ) :**

కెసిఆర్ బస్సు యాత్ర కాదు కదా.. మోకాల యాత్ర చేసిన భువనగిరి, నల్లగొండలో డిపాజిట్ కూడా దక్కదని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. మంగళవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితకు బెయిల్ దొరకదు అన్నారు.త్వరలో తండ్రీకొడుకులు కూడా జైలుకెళ్లడం ఖాయం అని జోష్యం చెప్పారు.రాష్ట్రంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లింది అన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని మంత్రి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 15 స్థానాలలో గెలుపొందుతాం అని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని బ్రస్టు పట్టించిన సీఎం కేసీఆర్, మంత్రిగా ఉన్న జగదీశ్ రెడ్డి వేలకోట్లు సంపాదించారు అని విమర్శించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాను బ్రస్టు పట్టించిన సంస్కారహీనుడు జగదీష్ రెడ్డి గురించి ఇక మాట్లాడను.. నా స్థాయిని దిగదార్చుకోను అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత నల్లగొండ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటిని వేగవంతం చేస్తాను అన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాము అన్నారు.నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజక వర్గాన్ని ఎన్నటికి మరువను అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో నన్ను గెలిపించిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీతో రఘువీర్ రెడ్డిని గెలిపించాలి కోరారు.సీఎం రేవంత్ రెడ్డితో తామంతా రాష్ట్ర అభివృద్ధి కోసం టీం వర్క్ గా పని చేస్తున్నాము అన్నారు.ఇటీవల నల్గొండ జిల్లా కేంద్ర ఆసుపత్రిని సందర్శించి గర్భిణీలు, చిన్నపిల్లలు ఉండే వార్డుకు ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా 32 ఏసీలు పెట్టించాను. ఎండ వేడితో వారంతా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.త్వరలో సూర్యాపేట, ఖమ్మం ఆస్పత్రులను సందర్శించి అక్కడ కూడా ఎయిర్ కండిషన్లను ఏర్పాటు చేయిస్తా అన్నారు. రాష్ట్రంలోని అన్ని ఐటిఐ లలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం అన్నారు.బుధవారం జరిగే రఘువీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు అంత పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్. పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి. నల్గొండ జడ్పిటిసి ఒంగోలు లక్ష్మయ్య. నల్లగొండ మార్కెట్ చైర్మన్ జూకూరు రమేష్. తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి.కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం సీనియర్ సభ్యురాలు రుద్రాక్ష లింగమ్మ మృతి

**ఎర్రజెండా కప్పి నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 23. (క్విక్ టుడే) :** సిపిఎం సీనియర్ సభ్యురాలు రుద్రాక్ష లింగమ్మ మరణం విచారకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.సోమవారం రాత్రి నల్గొండ పట్టణంలోని మూడో వార్డులో ఎస్టి కాలనీలో అనారోగ్యంతో మరణించిన రుద్రాక్ష లింగమ్మ పార్థివ దేహం పై మంగళవారం సిపిఎం జిల్లా నాయకులు ఎర్రజెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో లింగమ్మ భర్త రుద్రాక్షి ఎర్రయ్య సర్పంచిగా గ్రామానికి అనేక సేవలందించి రాజకీయ కక్షలతో హత్యకు గురై మరణించినప్పటికీ లింగమ్మ వారి కుటుంబ సభ్యులు నేటికి సిపిఎం పార్టీ సభ్యులుగా గ్రామంలో పేదలకు సేవలందించారని కొనియాడారు. అమరుల ఆశయ సాధన కోసం సామాజిక వివక్షత ,దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, ఎస్టీ కాలనీ శాఖ కార్యదర్శి రుద్రాక్ష రామచంద్రు, శాఖ సభ్యులు నకిరేకంటి జానయ్య, కుమారుడు రుద్రాక్షి శ్రీనివాస్, జ్యోతిబస్ , రుద్రాక్ష వెంకటయ్య , యాదయ్య,సుల్తాన్ ఎల్లయ్య, కిరణ్, అంజయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్ ని గెలిపించాలి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 23.(క్విక్ టుడే) :** పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలి, సీపీఐ(ఎం), భువనగిరి నియోజకవర్గం అభ్యర్థి జహంగీర్ గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీ నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్యలు అన్నారు. మంగళవారం రోజున కట్టంగూర్ మండలం ముత్యాలమ్మ గూడెం గ్రామంలో ఇంటింటా జహంగీర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్షాల బలాన్ని పెంచాలని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వం ఏర్పడేలా చూడాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చిందని, కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దశాబ్ద కాలంగా సాగించిన పాలనతో లౌకికవాద, ప్రజాస్వామ్య, భారత రిపబ్లిక్ ఉనికే ప్రమాదంలో పడిన నేపథ్యంలో 2024 లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు , ప్రజలను మతపరంగా విభజించేందుకు విషపూరితమైన తన మతోన్మాద సిద్ధాంతాలను ప్రయోగిస్తోందని, ఆ ప్రయత్నాలకు వ్యతిరేకంగా భారతదేశాన్ని కాపాడేలా ఈ లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు, ఈ ఎన్నికలను ఉపయోగించుకొని బీజేపీని , దాని మిత్రపక్షాలను ఓడించడమే ప్రతి దేశభక్తుని కర్తవ్యంగా భావించాలని, ప్రతీ కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ మన సిపియం విధానాలను ప్రజలవద్దకు తీసుకెళ్ళి మన అభ్యర్థి యండి జహాంగీర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, ముత్యాలమ్మ గూడెం మాజీ సర్పంచ్ వనం అంజయ్య, ఉడుగుండ్ల రామకృష్ణ, ముసుకు రవీందర్, చెరుకు అంజయ్య సిపిఎం సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు రాలిన మామిడి పంట



**చెన్నూర్, ఏప్రిల్ 23. క్విక్ టుడే న్యూస్:** చెన్నూర్ మండలంలో సోమవారం రాత్రి విచిన ఈదురు గాలులకు మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిలింది. ప్రతి ఏటా వేసవిలో పంట చేతికి వచ్చే సమయానికి ఈదురు గాలుల కారణంగా మామిడి కాయలు రాలి తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోయారు.ప్రభుత్వం స్పందించి మార్కెట్ యార్డ్ నిర్మించాలని, సంబంధిత అధికారులుచే సర్వే చేయించి మామిడి రైతులకు నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

**బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించండి**
**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**పినపాక, ఏప్రిల్ 23, క్విక్ టుడే న్యూస్ :** పినపాక నియోజకవర్గ మణుగూరు మండలం లోని స్థానిక కిన్నెర కల్యాణ మండప ంలో మంగళవారం ఏర్పాటు చేసిన పినపాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి కోరిక బలరాం నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన పార్లమెంట్ ఎన్నికల స న్నా హక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ గాలివీస్తుందని, రాహుల్ గాంధీ భారత ప్రధానిగా ప్రజల ఆశీస్సులు ఇతర పార్టీల మద్దతుతో ఎప్పుడో అయ్యారని, ఇక కేవలం ప్రమాణ స్వీకారం చేయడమే ఆలస్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాంతీయ పార్టీ భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ అటు కేంద్రంలో ఇటు తెలంగాణలో రెండు పార్టీలకు ప్రజల మధ్య సత్సంబంధాలు ఎప్పుడో తెగిపోయాయని అన్నారు. పది సంవత్సరాల పాటు తెలంగాణలో కేసీఆర్ రెండుసార్లు ప్రజలను నమ్మించి అమలు కాని పథకాలు సృష్టించి ప్రజలను నట్టేట ముంచారని అన్నారు. రాష్ట్రంలో లక్షల అప్పులు చేసి తన కుటుంబం బాగు గోలు చూసుకున్నారు తప్ప ప్రజల కనీస అవసరాలను తీర్చలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తుక్కుగూడ లో జరిగిన బహిరంగ సభలో ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ఆరు గ్యారెంటీ ల పథకాలలో ఐదు పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంద రోజులలో అమలుపరచారని ఇక మిగిలింది ఒక పథకం అని అన్నారు. అలాగే ఆగస్టు 15 కల్లా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ప్రమాణం అన్నారని తెలిపారు.

రేపు జరిగే పార్లమెంటరీ ఎన్నికల్లో రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చూడాలంటే తెలంగాణలో 14 పార్లమెంటు అభ్యర్థులను అత్యధిక ఓట్లు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మాజీ కేంద్రమంత్రి పిలిస్తే పలికే మనసున్న వ్యక్తి మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను పార్లమెంట్ అభ్యర్థిగా అధిక మెజారిటీతో గెలిపించుకొని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే బలరాం నాయక్ ను కేంద్ర మంత్రి గా చేయడం కోసం మనమంతా ఈ 20 రోజులు నిర్విరామ కృషి చేసి చేయి గుర్తుపై ఓట్లు వేయించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వరరావు.పాయం వెంకటేశ్వర్లు, పొదెం వీరయ్య. బలరాం నాయక్ .తుళ్లూరు బ్రహ్మయ్య. భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు. సంతోష్, బట్ట విజయ గాంధీ.,సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బి అయోధ్య. నియోజకవర్గ మండల అధ్యక్షులు కార్యదర్శి నాయకులు మహిళా సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసలు సమస్యలపై పలాయనవాదం !



ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉన్న పార్టీలే తమ నిజాయితీని నిరూపించుకోవాల్సి ఉంటుంటి. తాము అధికారంలో ఏయే మంచి పనులు చేశామో. ఎవరెవరనికి మంచి జరిగిందో..ప్రజలకు ఏ రకంగా మేలు జరిగిందో చెప్పాలి. కానీ ఈ ఎన్నికల్లో అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న మోడీ జిఎస్టీ, నిరుద్యోగం, ఉపాధి రంగాలపై ఎలాంటి ప్రభావం కలిగిందో వివరించడం లేదు. ప్రజలు ఈ రంగాల్లో ఎంతగా నష్టపోయారో చెప్పడం లేదు. కానీ కొత్త సమస్యలను తెరపైకి తెచ్చి లబ్ధిపొందే ప్రయత్నంలో ఉన్నారు. ఇందులో భాగంగా రెండు సమస్యలను తెరపైకి తెచ్చారు. ఇవి ఎంత వరకు లబ్ది కలుగచేస్తాయనన్నది చూడాలి. ఇవి ఏ మేరకు బిజెపికి ఓట్లు తెచ్చి పెడతాయన్నది చూడాలి. ఇందులో కచ్చతీవు ద్వీపం ఒకటి కాగా...నాటి ప్రధాని మోన్మోహన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం మరోటి. ఈ రెంటినీ మోడీ ప్రస్తావిస్తూ ఓట్లకు పోతున్నారు. నిజానికి మంచి పాలన చేసి, దేశానికి మంచి జరిగివుంటే ఇంతగా రచ్చ చేయాల్సిన అవసరం లేదు. యాభైయేళ్ళక్రితం భారత్‌-శ్రీలంక మధ్య కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా పాక్‌ జలసంధిలోని కచ్చతీవు ద్వీపం శ్రీలంక అధీనంలోకి పోయింది. 1974జూన్‌లో ఇందిరాగాంధీ-సిరిమావో బండారునాయకే చేసుకున్న ఈ స్నేహపూర్వక ఒప్పందం మనదేశానికి భద్రతా పరంగా పెద్ద నష్టాన్ని చేకూర్చిందని ప్రధాని నరేంద్రమోదీ తొలిదశ ఎన్నికలకు మందు ప్రస్తావించారు. కొత్త సత్యాలు బయటపడుతున్నాయనీ, దేశానికి వ్యూహాత్మకంగా ముఖ్యమైన ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్‌ నిర్లక్ష్యం గా పొరుగుదేశానికి కట్టబెట్టిందని ఆయన ట్వీట్లు చేశారు. తమిళనాడులో ఎలాగైనా కాలూనాలన్న బలమైన కాంక్ష వల్ల కాబోలు, కచ్చతీవుకు సంబంధించి ఏదో కొత్తగా బయట పడిందని మోదీ అన్నారు. కానీ, తమిళనాట డీఎంకె, అన్నాడీఎంకెలకు ఈ అంశం దశాబ్దాలుగా రాజకీయాస్త్రంగా ఉపకరిస్తున్నదే. తమిళ మత్స్యకారులమీద శ్రీలంక దాష్టీకం ప్రదర్శించినప్పుడల్లా తమిళనాడులో రాజుకొనే వేడి ఇదే. కచ్చతీవు అప్పగింత రాజ్యాంగవ్యతిరేకమని 2008లో జయలలిత సుప్రీంకోర్టులో కేసువేయడం, దానిని వెనక్కి తీసుకోవాలంటే యుద్ధం ఒక్కటే మార్గమని అటార్నీ జనరల్‌ పేర్కొనడం ప్రధానికి తెలియనివేమీ కావు. మోదీ తొలివిడత పాలనలో బంగ్లాదేశ్‌తో చేసుకున్న ఓ ఒప్పందంతో కాంగ్రెస్‌ ఈ కచ్చతీవు ఒప్పందాన్ని పోలుస్తోంది. భారతదేశానికి చెందిన 111చిన్నాచితకా భూభాగాలను బంగ్లాదేశ్‌కు ఇచ్చేస్తూ, ఈ సరిహద్దుల ఒప్పందం కేవలం భూమికి పరిమితమైనది కాదని, రెండు హృదయాల కలయికని మోదీ వ్యాఖ్యానించిన విషయాన్ని కాంగ్రెస్‌ గుర్తుచేస్తూ ఎదురుదాడికి దిగుతోంది. పదేళ్ళపాలన తరువాత, సరిగ్గా లోక్‌సభ ఎన్నికలము ందు కచ్చతీవుతో ముడిపడిన దేశసమగ్రత, భద్రత ప్రధానికి గుర్తురావడం విశేషం. ఇందిరా గాంధీ ఎంతో నిర్లక్ష్యంగా ఈ కీలకమైన ప్రాంతాన్ని లంకకు ఇచ్చేశారని బీజేపీ పెద్దలు రాద్ధాంతం చేయడం ఎన్నికల ఎత్తుగడగానే చూడాలి. దేశభద్రతకు అత్యతం ప్రాధాన్యం ఇస్తున్న మోడీకి కచ్చతీవు ఇంతకాలం గుర్తుకురాకపో వడాన్ని ఏమనుకోవాలి. కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలోకీ, ఇరకాటంలోకి నెట్టడానికి ప్రయత్నించ డంలో భాగమే అన్న విమర్శలపై సమాధానం రావాల్సి ఉంది. ఇక మరో విషయం దేశ సంపదను ఇతరులకు పంపిణీ చేస్తారని చేసిన వ్యాఖ్యలు. వాస్తవ సమస్యల నుండి దృష్టి మరల్చడానికి మోడీ కొత్త వ్యూహాలు పన్నుతున్నారని, విషపూరిత భాషతో ద్వేష ప్రసంగాలు చేస్తున్నారని, అయితే ఈ అబద్దాల వ్యాపారానికి ముగింపు దగ్గరకొచ్చిందని కాంగ్రెస్‌ తీవ్రంగా మండిపడింది. ప్రజల సంపద అంతా చొరబాటు దారులకు కాంగ్రెస్‌ తిరిగి పంపిణీ చేస్తుందని ప్రధాని మోడీ రాజస్థాన్‌ ఎన్నికల ర్యాలీలో చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగగా, కాంగ్రెస్‌ కూడా భగ్గుమంది. ధరలు పెరుగుదల, నిరుద్యోగం ప్రముఖంగా ప్రస్తావిస్తూ తాజాగా కాంగ్రెస్‌ విడుదల చేసిన ప్రకటనను షేర్‌ చేస్తూ మోడీ ప్రస్తావించారు. ప్రధాని మోడీ అనేక సమస్యలపై విషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. ఒక చిన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పాలి. 1951 నుంచి ప్రతి పదేళ్ల కోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తుంటారు. దీనివల్ల షెడ్యూల్‌ కులాలు, తెగల జనాభా ఎంత ఉందో వాస్తవంగా తేలుతుంది. 2021లో జనాభా లెక్కలు జరగాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు జరగ లేదు. ఈ విషయంలో ప్రధాని ఎందుకు మౌనంగా ఉంటున్నారని కాంగ్రెస్‌ మరో విషయాన్ని లేవనెత్తింది. దీనిపై కాంగ్రెస్‌ నేత జైరామ్‌ రమేశ్‌ ప్రశ్నించారు. ఇది అంబేద్కర్‌ రూపొందించిన రాజ్యాంగాన్ని నాశనం చేయడానికే ఈ కుట్ర అని ఆయన ఆరోపించారు. ప్రధాని మోడీని ఓటమి భయం వెంటాడుతోందని, అందు కోసమే రెండు మతాల మధ్య చిచ్చు పెట్టే మాటలకు తెరలేపారని కాంగ్రెస్‌ నేతలు విరుచుకుపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను ముస్లింల కు పంచి పెడుతుందంటూ మోడీ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమైనవన్నారు. కాంగ్రెస్‌ పార్టీ 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిందని, ఏ నాడూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోలేదని పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు ఎన్నికల వేళ ప్రజలకు సంబంధం లేని రెండు విషయాలపై చర్చ సాగదీస్తున్నారు. పదేళ్లుగా అధికారం లేక చేవచచ్చిన కాంగ్రెస్‌ను మోడీ ఎందుకు ఇంకా వెన్నాడుతున్నారన్నదే సమస్య. ప్రజలకు మంచి చేస్తే మంచి గురించి చెప్పాలి. కానీ ఏనాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మోడీ ప్రస్తావించడం లేదు. తాను చేసిందే అంతా మంచి అనే భావనలో ఉన్నారు. అందుకే ఏదో భయం ఆవరించి ఉంటుందని కాంగ్రెస్‌ విమర్శలు చేస్తోంది. ఈ క్రమంలో ప్రజలు కూడా ఎవరేంటో పరిశీలించుకునే అవకాశం ఉంది.

# అధికారం సరే..ఏం చేశారో చెప్పండి !

### - ఎన్నికల్లో అభివృద్ధి గురించి చెప్పని బిజెపి - విపక్షాలపై విమర్శలే లక్ష్యంగా ప్రచారం

**న్యూఢిల్లీ,ఏప్రిల్‌23:** కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బిజెపి..మరోమారు అధికారం కోసం ప్రయత్నించడంలో తప్పు లేదు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మళ్లీ అధికారంలోకి రావాలనుకోవడం లోనూ తప్పులేదు. అలాగే కొత్తగా తెలంగాణ,ఎపిల్లోనూ పాగావేయాలని ప్రయత్నించడంలోనూ తప్పులేదు. దేశం అంతా తమ ఏలుబడిలో ఉండాలని కోరుకోవడంలోనూ తప్పు లేదు. అయితే అధికారం ఎందు కోసం..ఎవరికోసం.. అన్న ప్రశ్నలు వేసుకోవాలి. కేవలం మోడీని మోయడానికే అధికారమా..లేక ప్రజలకు మేలు చేయడానికా అన్న ప్రశ్నలు బిజెపి నేతలు వేసుకోవాలి. దేశానికి సేవచేసే క్రమంలో ఎంతవరకు విజయం సాధించారో చెప్పాలి. పార్లమెంటులో సమస్యలకు సమాధానం చెప్పలేని వాళ్లు..సమస్యలపై చర్చించలేని వారు ప్రజలకు ఏ మేరకు సేవ చేశారని ఎలా చెప్పగలం. పార్లమెంటులో ఏదైనా అంశంపై చర్చకు పట్టుబట్టినా దానిని దాటవేస్తూ వచ్చారు. ప్రజలకు మంచి చేసేందుకు ఎవరు ముందుకు వచ్చినా మంచిదే...ఆ పని బిజెపి చేస్తుందనుకుంటే ప్రజలు తప్పకుండా బిజెపినే ఆదరిస్తారు. కానీ ఎదుటి పార్టీలను నిందించడం ద్వారా అధికారంలోకి రావడం అన్నది అసంభవం. కర్నాటకలో ఏం చేశారో..గుజరాత్‌లో ఏం చేశారో..మధ్య ప్రదేశ్‌లో ఏం చేశారో చెప్ప గలగాలి. కానీ బిజెపి నేతలు అలా చెప్పడం లేదు. ఎందుకంటే చెప్పుకోవడానికి ఏమీ లేదు కనుక చెప్పడం లేదు. ఎంతసేపు కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టించడం.. తప్ప మరోటి చేయడం లేదు. ఈ దృష్టిని ప్రజా సంక్షేమంపై సారించివుంటే బిజెపికి తిరుగు ఉండేది కాదు. కానీ చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో మోడీ, అమిత్‌ షాలు పోటీ పడుతున్నారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా అవినీతి కేసుల్లో దర్యాప్తు సాగుతోంది. అందుకే తెలంగాణకు లేదా ఎపికి ఏం చేశారో చెప్పాలి.

సవాళ్లకు జవాబు ఇవ్వాలి. తెలంగాణకు ఏదో చేశామంటే నమ్మేవాళ్లు ఎవరని వస్తున్న ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పాలి. బయ్యారం ఉక్కు అతీగతీ లేదు. విభజన హామీలు అమలు కానేకాలేదు. ఈరాష్ట్రానికి మెగా టెక్స్‌టైల్‌ పార్క్‌ మంజూరు కోరుతున్నా పట్టించుకోలేదు. ప్రధాని పదవి ప్రజలు పెట్టిన భిక్ష. ఎవరు ఉండాలో వద్దో ప్రజలు తేలుస్తారు. కావాలనుకుంటే ప్రజల మనసులు గెలిచేలా ఇంత వరకు ఏం చేశామో చెబుతారు. లేదా ఒకవేళ అధికారం ఇస్తే ఎలాంటి అభివృద్ధి చేస్తామో వివరిస్తారు.కానీ అమిత్‌షా, బీజేపీ నేతలు మాత్రం ప్రజల్లో విద్వేష పెంచేందుకు, భ్రమలు కల్పించేందుకు మాత్రమే పరిమితం అయ్యారు. అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా బిజెపి నేతల ఆరోపణలు ఉన్నాయి. నిజానికి అవినీతి ఉంటే నిగ్గు తేల్చాలి. తమ చేతుల్లో ఉన్న కేంద్ర దర్యాప్తు సంస్థలతో నిజాయితీగా విచారణ చేయించాలి. అవినీతి ఎక్కడ..ఏ రూపంలో ఉన్నా విచారణ జరగాల్సిందే. నిజాయితీగా దీనికి పూనుకోవాలి. అక్రమార్కులను చీల్చి చెండాడాలి. అంతేగానీ కేవలం విపక్ష పార్టీల అవినీతిని ఎత్తిచూపుతూ..తమ పార్టీకి చెందిన వారి అవినీతి గురించి మాట్లాడకపోవడం కూడా అవినీతి కిందే లెక్కకట్టాలి. ఇకపోతే ప్రజలంతా మన ప్రజాస్వామ్యం సక్రమంగా మనుగడ సాగిస్తున్నదా లేదా అన్న ఆలోచన చేయాలి. పాలకులు నిజాయితీ గా ఉంటున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఓట్లను అమ్ముకోవడంతో వారు మన నెత్తిన ఎక్కి కూర్చుంటున్నారు. అధికారం దక్కగానే వారు తీసుకునే నిర్ణయాలకు మనం బలవుతున్నాం. వారు విదిల్చే తాయిలాలకు లొంగడం వల్ల మనలను అమాయకులను చేసి ఆడిస్తున్నారు. ఇవన్నీ ప్రజలుగా ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఓటేసే ముందు..వేసిన తరవాతా నేతల తీరు గురించి ఆలోచించాలి. వారి కుట్రలకు ప్రజలు బలిపశువులు కాకూడదు.

# జనాభా పెరుగుదల అభివృద్ధికి ఆటంకం

### - జనాభా నియత్రణ అత్యావశ్యకం - అహారధాన్యాల కొరతకు అదే కారణం

**న్యూఢిల్లీ,ఏప్రిల్‌23:** ప్రపంచ జనాభాలో అత్యధికంగా ఉన్న దేశంగా భారత్‌ రికార్డులకు ఎక్కింది. చైనాను వెనక్కి నెట్టి 144 కోట్ల జనాభాతో మనం ముందు వరసలో నిలబడ్డాం. ఇది అభివృద్ధికి సూచిక కాదని గుర్తించాలి. వెనకబడి పోవడానికి..ఆర్థికంగా మరిందగా దెబ్బతినడానికి సూచికగా గుర్తించాలి. కొన్ని దేశాల్లో జనాభా పెరిగింది. కొన్ని దేశాల్లో జన సంఖ్య తగ్గుముఖం పట్టింది. వృద్ధుల సంఖ్య పెరిగి, యువ జనాభా తగ్గడం కూడా ఆందోళన కలిగించే విషయమే. తక్కువ భూభాగం కలిగి ..ఎక్కువ జనాభాతో బాధపడే దేశాలు అభివృద్ధిని సాధించలేవని ఈ సందర్భంగా పాలకులు గుర్తించాలి. ఈ అనుభవంతో జనభా నియంత్రణకు మనం నడుం బిగించకపోతే.. అధోగతి పాలవుతామని గుర్తించాలి. ఇలా జనాభా పెరుగుతూ పోతుంటే.. ఎంతగా పంటలు పండించినా తిండిగింజలు దొరకవు. అలాగే నిరుద్యోం పెరుగుతుంది. అధిక జనాభాతో బాధపడే దేశాల్లోని ప్రజలకు అన్ని సదుపాయాలూ కల్పించడం కష్టం. ఈ కారణంగానే చాలా దేశాలు వెనకబడే ఉంటున్నాయి. వాస్తవ పరిస్థితులను ప్రభుత్వాలు, ప్రజలు అర్థం చేసుకోవాలి. జనాభాను తగ్గించుకుని, పేదరికాన్ని పారదోలాలి. లింగ వివక్షతను రూపు మాపి, సమానత్వాన్ని, మానవత్వాన్ని మెరుగు పరచి మానవ హక్కులను కాపాడాలి. ఇందుకు అనుగుణంగా జనాబా నియంతరణకు ఎవరికి వారు పాటుపడాలి. ఆధునిక ప్రపంచంలో చాలా గ్రామాల్లో తాగునీరు లేక వ్యాధుల బారిన పడుతున్నారు. నగరాలన్నీ మురికి కూపాలుగా మారిపోతున్నాయి. కుటుంబ పోషణార్థం బాలలు వెట్టిచాకిరీ వైపు పయనిస్తున్నారు. బాలకార్మిక వ్యవస్థ పురుడు పోసుకోవడానికి ఆర్థిక లేమి కారణమౌతున్నది. విద్యా సౌకర్యాలు లేక, పట్టించుకునే వారు కరువై వీధి బాలలుగా మారే వారి సంఖ్య ప్రస్తుత ఆర్థిక సంక్షోభ నేపథ్యంలో పెరిగే అవకాశముంది.జనాభా పెరుగుదల వలన కలిగే దుష్పరిణామా లను క్యరాజ్యసమితి దశాబ్దాల క్రితమే కార్యాచరణ ప్రారంభించింది. పలు ప్రపంచ దేశాలు సైతం చేతనైన ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా, ప్రపంచ ప్రజల, ప్రభుత్వాల ఆలోచనా విధానంలో మార్పు రాకపోతే ఫలితం శూన్యం. కాబట్టి జనాభా పెరుగుదల వలన కలిగే విపత్కర పరిణామాలపై ప్రజల్లో నిరంతర చైతన్యం కలిగించాలి. 800 కోట్లకు చేరువలోనున్న ప్రపంచ జనాభాకు అన్ని వసతులు సమకూర్చవలసిన బాధ్యత వాటిపై ఎంతైనా ఉంది. ఇప్పటికే అడవులను, పచ్చని భూములను ధ్వంసం చేసి, పర్యావరణాన్ని నాశనం చేసేశారు. దాని ఫలితాలను ప్రజలు చవిచూస్తున్నారు. సరైన వసతి లేదు. ఆహార భద్రత లేదు. విద్యా వైద్య సదుపాయాలు గగన కుసుమంలా మారాయి. జనాభాను గణనీయంగా తగ్గించుకునే అవకాశాలను ఆచరించాలి. జనాభాలో వృద్ధుల శాతం పెరుగడటంతో చైనా వన్‌ చైల్డ్‌ విధానానికి వీడ్కోలు చెప్పింది. ఇద్దరు పిల్లలను కనేందుకు జంటలకు అనుమతి ఇచ్చింది. ఇస్లామిక్‌ విప్లవం తర్వాత ఇరాన్‌లో జనాభా విస్ఫోటనం జరిగింది. కాని ప్రస్తుతం జనాభా తగ్గుముఖం పడుతున్నది. ఇటలీ జనాభా తరిగిపోయి, వృద్ధులు పెరిగిపోతున్నారు. జపాన్‌ జనాభాలో సగం మంది వృద్ధులు వుండే అవకాశాలున్నాయి. భారత జనాభా చైనాను అధిగమిస్తుందని అంచనా ఇప్పుడు నిజమయ్యింది. జన విస్ఫోటనం మధ్య మానవాళి ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆహార, ఆవాస, తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో ప్రపంచమంతా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రపంచ దేశాలన్నీ నిర్దిష్టమైన ప్రణాళిక, కార్యాచరణతో సమిష్టి తత్వంతో ముందుకు సాగాలి. అందుకు ఏ దేశం ఆ దేశం కార్యాచరణ చేయాలి. ఇందులో భారత ప్రభుత్వం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్దం చేయాలి. జనాభా నియంత్రణ అన్నది జాతీయ కార్యాచరణ కావాలి. ప్రజలను చైతన్యం చేయడంతో పాటు..బలవంతంగా నియంత్రణ పద్దతులు అవంబిచేలా చేయాలి. లేకుంటే దేశంలో ఆర్థిక సంక్షోభం బద్దలు కాగలదు.

# మానేరు వాగుపై వంతెన నిర్మాణంలో లోపాలు

### - ఈదురుగాలులకే కూలిన వంతెన - అర్థరాత్రి కూలడంతో తప్పిన ముప్పు

**పెద్దపల్లి,ఏప్రిల్‌ 23:** పెద్దపల్లి జిల్లాలో మానేరు వాగుపై నిర్మాణంలోని వంతెన కూలిపోయింది. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జ్‌ సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా కూలిపోయింది. అయితే, ఈదురు గాలుల బీభత్సానికే వంతెన కుప్పకూలినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి బ్రిడ్జ్‌ పిల్లర్లు కుంగిపోయాయి. దీనికి తోడు రాత్రి ఈదురు గాలుల ప్రభావంతో బ్రిడ్జిపై ఉన్న గైడర్లు కింద పడిపోయాయి. నాసిరకమైన పనులు జరుగుతుండటంతోనే బ్రిడ్జ్‌ కూలిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ఓడేడు నుంచి జయశంకర్‌ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016లో ఆగస్టులో రూ.49 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభం కాగా.. మధ్యలో గుత్తేదారులు మారడం, నిధుల లేకపోవడం



వంటి కారణాలతో బ్రిడ్జ్‌ నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. ఈ క్రమంలో తొమ్మిదేళ్లు గడిచినా బ్రిడ్జ్‌ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటివరకూ 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ప్రస్తుతం అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. వంతెన కూలడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని ఆ వైపు రాకపోకలు నియంత్రించారు. పగటివేళ వంతెన కూలుంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో వంతెన నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్‌ కోసం పెట్టిన చెక్కలు చెదలు పట్టడంతో గట్టర్లు ఓ వైపు వంగినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల బ్యాలెన్స్‌ తప్పి వంతెన కూలింది.

## అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

### భారీగా నష్టపోయిన రైతులు

**హైదరాబాద్‌,ఏప్రిల్‌23:** అకాల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాలు మరోసారి రైతులను నట్టేట ముంచాయి. చేతికొచ్చిన పంటను నేలపాలు చేశాయి. వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కోతకొచ్చిన మక్క, వరి చేన్లు నేలకొరిగి పోగా.. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న వడ్లు తడిసిపోయాయి. వాన నీటిలో కొట్టుకు పోయాయి. పక్వానికొచ్చిన మామిడి కాయలన్నీ రాలిపోయాయి. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కరీంనగర్‌, వరంగల్‌, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట్‌ జిల్లాలో రైతులు భారీగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షాలకు ఆగమవుతుండడంతో లబోదిబోమని మొత్తుకుం టున్నారు రైతులు. ఇకపోతే పలుచోట్ల సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు తోడు నీటి సమస్య కూడా తోడయ్యింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో మంత్రులు జిల్లాల్లో స్వయంగా పరిశీలించారు. త్వరలోనే పంట నష్టాలన్ని లెక్కకట్టి పరిహారం అందచేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. అకాల వర్షాలతో ఎన్నడూ లేని విదంగా పూర్తి పంట నష్టపోయిన ప్రాంతాల్లో బిఆర్‌ఎస్‌ నేతలు ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించారు. రైతులలో భరోసా నింపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.

## ధాన్యానికి పెరుగుతున్న డిమాండ్‌

### ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక

**నిజామాబాద్‌,ఏప్రిల్‌23:** ఈసారి దేశీయంగా ధాన్యానికి మంచి డిమాండ్‌ ఉందని భావిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. మరోవైపు ధాన్యం సేకరణకు ఇప్పటినుంచే పక్కాగా కార్యాచరణ చేస్తున్నారు. గత యేడాదితో పోలిస్తే జిల్లాలో ఈసారి పెద్దఎత్తున దిగుబడులు వస్తాయన్నారు. సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్ళాయి. రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గతంలోనే సిఎం రేవంత్‌ ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరికోతలు మొదలుపెట్టడంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు. సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా ప్రైవేట్‌కే అమ్ముకు నేందుకు మొగ్గుచూపుతుండగా దొడ్డురకం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు కేంద్రాల్లో కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బోధన్‌ డివిజన్‌తో పాటు ఆర్మూర్‌ డివిజన్‌లోని కొన్ని మండలాల్లో సన్నరకాలను రైతులు బయటనే అమ్మే అవకాశం ఉంది. ధాన్యం తరలింపుకోసం జిల్లా వ్యాప్తంగా వాహనాలను అందుబాటులో ఉంచేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్‌ ఆదేశాలతో అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

## కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### మార్నింగ్‌ వాకర్స్‌ను కలిసి బలరామ్‌ ప్రచారం



భద్రాచలం,ఏప్రిల్‌23: మానుకోట కాంగ్రెస్‌ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ పార్లమెంట్‌ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్నింగ్‌ వాక్‌ లో ప్రచారం చేపట్టారు. మంగళవారం ఉదయం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాల మైదానంలో మార్నింగ్‌ వాక్‌ చేస్తూ ప్రచారం చేసారు. మార్నింగ్‌ వాకర్స్‌ తో సమావేశమైన బలరాం నాయక్‌ మాట్లాడుతూ పార్లమెంట్‌ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్‌ పార్టీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు మాజీ గ్రంథాలయ చైర్మన్‌ బోగాల శ్రీనివాస్‌ రెడ్డి,సీనియర్‌ నాయకులు తోటకూర రవి శంకర్‌,పట్టణ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్‌,డోర్నకల్‌ నియోజకవర్గ పార్లమెంట్‌ ఎన్నికల కోఆర్డినేటర్‌ జూలకంటి సీతారాం రెడ్డి, బొలిషెట్టి రంగారావు,రాసమల్ల రాము,ఎస్‌ కె అలీ పాషా,సిద్ది గణెళిష్‌,బస్వ రాజు తదితరులు పాల్గొన్నారు. పార్లమెంట్‌ ఎన్నికల్లో మోడీ, కెసిఆర్‌ మధ్య చీకటి ఒప్పందం ఉందని విమర్శించారు. బిఆర్‌ఎస్‌ కుట్రపూరిత రాజకీయాలను తిప్పికొట్టాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్‌కు మాదిరిగానే పార్లమెంట్‌ ఎన్నికల్లో మోడీని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బిజెపి మతాలు, భాషల మధ్య చిచ్చుపెట్టి నీచ రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. రాముడి పేరుతో ఎంతకాలం రాజకీయాలు చేస్తారని విమర్శించారు. కెసిఆర్‌ అవినీతి, ధరణితో కొల్లగొట్టిన భూములపై విచారణ కోసం బిజెపి నేతలు ఎందుకు సిబిఐని తీసుకుని రాలేదని నిలదీశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న నరేంద్ర మోడీ నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. స్విస్‌ బ్యాంకులో దాచిన రూ.లక్షల కోట్ల నల్ల ధనాన్ని తెచ్చి జన్‌ధన్‌ ఖతాల్లో వేస్తానని విస్మరించారని, ఏడాదికి కోటి ఉద్యోగాలు ఏమయ్యాయని అన్నారు. మోడీకి ఓట్లు ఎందుకు వేయాలని అన్నారు. మతం, దేవుడు పేరుతో రాజకీలు చేసే బిజెపిని పొలిమేరల వరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యత తనపై ఉందని అన్నారు. ఎన్నికలు ముగియగానే అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్‌ కార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలతో ఈ ప్రాంతలో ఎంతోమంది పేదలు ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. తాము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాల రద్దుకు కుట్ర జరుగుతోందని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## తనిఖీల్లో పట్టుబడ్డ బంగారం, వెండి

**తిరుపతి,ఏప్రిల్‌ 23:** అసెంబ్లీ, పార్లమెంట్‌ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. దీంతో పలు ప్రాంతాల్లో నగదు, బంగారం భారీగా పట్టుబడుతోంది. ఈ నేపథ్యంలోనే.. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం బుధనం దగ్గర పోలీసులు తనిఖీలు చేయగా.. కారులో భారీగా బంగారం, వెండి పట్టుబడ్డాయి. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదు తరలిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. పట్టుబడ్డ సోత్తు విలువ సువారు 9 కోట్లు విలువ చేస్తునందిన పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బైక్‌పై నుంచి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

### యువకుడు దుర్మరణం

**హైదరాబాద్‌,ఏప్రిల్‌ 23:** హైదరాబాద్‌ నగరంలోని ఉప్పల్‌లో ఘోర ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం ఓ యువకుడు బైక్‌పై వెళ్తుండగా అది స్కిడ్‌ అయింది. దీంతో బైక్‌ వెనుకాల దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు ఆ యువకుడి పైనుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని వర్షిత్‌ రెడ్డిగా గుర్తించారు. కొడుకు మృతదేహాన్ని చూసి అతని తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం

**- ఓటు మాత్రం ఖచ్చితంగా వేయండి**

**- ప్రజాస్వామ్య బలోపేతానికి పార్టీలు కృషి చేయాలి - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచన**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:** ఏ పార్టీకి ఓటు వేయాలనుకుంటే ఆ పార్టీకి ఓటు వేయండి...కానీ ప్రజలంతా ఓటింగ్‌లో తప్పకుండా పాల్గొనండి అంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. ఓటు అన్నది మన హక్కు అని, అది ప్రజాస్వామ్యాన్ని నిలుపుతుందని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ వేరిఫై చేసుకోవాలని, ఓటు ఉందా లేదా అన్ని సిరచూసుకోవాలన్నారు. వెంకయ్యనాయుడు నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్య నాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ... తాను చేసిన సేవలను గుర్తించి కేంద్రం పద్మ విభూషణ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భవించా.. అందుకే రాలేదని తెలిపారు. ఇకపై ప్రజలతో ఉంటా అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను, ఇతర అంశాలను నిన్న కూడా ప్రధానితో చర్చించినట్లు చెప్పారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్ళనని తేల్చిచెప్పేశారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తూ ఉంటానని తెలిపారు. వచ్చే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్నారు. కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐఎం అనేక సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. ప్రజా జీవితంలో ప్రతిఒక్కరు యాక్టివ్ గా ఉండాలని.. ఎవరి పని వారు సక్రమంగా చేయడమే దేశ భక్తి అని చెప్పుకొచ్చారు. నేతలు పార్టీలు మారడం ట్రెండ్‌గా మారిందని.. ఇది డిస్టర్బింగ్ ట్రెండ్ అని వ్యాఖ్యలు చేశారు. పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరొచ్చన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదన్నారు. యాంటీ డిఫెక్షన్ లా ను బలోపేతం చేయాలని తెలిపారు. రాజకీయపార్టీలు ఏం చేయగలుగుతారో అవే మేనిఫెస్టోలో హామీలుగా ఇవ్వాలని సూచించారు. చెట్లకు డబ్బులు కాయవనేది వాస్తవమన్నారు. తాను ఉచితాలకు వ్యతిరేకమన్నారు. విద్య, ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలని.. ప్రజలు కూడా ఉచితాలను ప్రశ్నించాలని అన్నారు. అసభ్యంగా మాట్లాడేవారు, అవినీతి పరులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. పార్టీకి నేనిచ్చే స్థానం నా జీవితంలో మారదు. ఆర్టికల్ 370 రద్దు నేను రాజ్యసభ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆమోదం పొందడం జీవితంలో గొప్ప అంశం. లోక్‌సభలో మెజారిటీ ఉన్నా మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభను వాయిదా వేయకుండా నడిపించా. శాంతియుతంగా చర్చల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందింది. రాజకీయ పార్టీలు వారి సభ్యులను పార్లమెంట్ ప్రొసీడింగ్స్ సరిగా జరిగేలా ట్రెయిన్ చెయ్యాలి. దేశం రోజు రోజుకు



ముందుకు వెళ్తుంది. ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. శత్రు దేశాలు భారత్‌ను చూసి ఓర్చుకోలేక పోతున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్టులు

**ఇప్పుడు రెండో పార్ట్ మొదలయ్యిందన్న కెటిఆర్**

**రంగారెడ్డి,ఏప్రిల్23:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసంపార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసం గించారు. తెలంగాణలో 17ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాల ంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానా ల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు.

ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికి పందల్లా జారుకున్నారు. 93కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్.ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు.అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలని కేటీఆర్ అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజల ను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టులోపుచేస్తామంటున్నారు.

మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు.

# పిఠాపురంలో జనసేనాని నామినేషన్

**- పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114.76,78,300 - అఫిడవిట్‌లో పేర్కొన్న నేత**

**కాకినాడ,ఏప్రిల్23:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్.. పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నటుడు నాగబాబు, పిఠాపురం టీడీపీ ఇంచార్జి వర్మ పాల్గొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలులోని నివాసం నుంచి పవన్ భారీ ర్యాలీగా బయల్దేరారు. ఈ ర్యాలీ చేబ్రోలు నుంచి పిఠాపురంలోని పాదగయ క్షేత్రం వరకు కొనసాగింది. జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పవన్ జాతీయ జెండా పట్టుకుని ప్రజలకు అభివాదం చేస్తుండగా ర్యాలీ ముందుకు సాగింది.ఈ సందర్భంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లో గత అయిదు ఆర్థిక సంవత్సరాల ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు జనసేనాని తెలిపారు. గత 5 ఏళ్లలో పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114.76,78,300 (నూట పద్నాలుగు కోట్ల 76 లక్షల 78 వేల 3 వందల రూపాయలు)గా ఉంది. తన సంపాదనకు సంబంధించి ఆదాయ పన్నుగా రూ.47,07,32,875 (47 కోట్ల 7 లక్షల 32 వేల 8 వందల డెబ్బై ఐదు రూపాయాలు), జీఎస్టీ రూపంలో మరో రూ.28,84,70,000 (28 కోట్ల 84 లక్షల 70 వేల రూపాయలు) పవన్ కళ్యాణ్ చెల్లించారు. ఎన్నికల అఫిడవిట్ లో పవన్ కళ్యాణ్ తన అప్పుల గురించి వెల్లడించారు. పవన్ కళ్యాణ్ కు ఓవరాల్ గా అప్పులు రూ.64,26,84,453 (64 కోట్ల 26 లక్షల 84 వేల 4 వందల 53 రూపాయలు) ఉన్నాయి. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి రూ.17,56,84,453 (17 కోట్ల 56 లక్షల 84 వేల 4 వందల యాభై మూడు రూపాయలు) అప్పుగా తీసుకున్నారు. వ్యక్తుల నుంచి



పవన్ కళ్యాణ్ తీసుకున్న అప్పులు రూ.46,70,000 (46 లక్షల 70 వేల రూపాయలు) ఉన్నాయి. పవన్ కళ్యాణ్ వివిధ సంస్థలకు, జనసేన పార్టీ చేపట్టే సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల నిమిత్తం విరాళాలు అందించారు. ఇందులో జనసేనకు రూ.17,15,00,000 ఉన్నాయి. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, క్రియాశీలక కార్యకర్తలకి ప్రమాద బీమా లాంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా వేర్వేరు సందర్భాలలో విరాళాలు ఇచ్చారు. వివిధ సంస్థలకు రూ.3,32,11,717 (రూ.3కోట్ల32లక్షలు) విరాళాలు అందచేశారు.

# సిఎం రేవంత్ తీరు దారుణం

**- ప్రచారంలో మోడీలు..బోడీలు అంటూ విమర్శలా - నాణానికి బొమ్మా బొరుసు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు**

**- ఘాటుగా స్పందించిన రఘునందన్ రావు**

**మెదక్,ఏప్రిల్23:** లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ రెండు పార్టీల్లోని నేతలు ఒకరిపై ఒకరు ప్రతివిమర్శలు గుప్పించుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం మెదక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ప్రచారంలో బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుపై రేవంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనకు ఘాటైన సమాధానం ఇచ్చారు రఘునందన్ రావు. అహంకారం తో మోదీలు.. బోడీలు అని రేవంత్ రెడ్డి మాట్లాడొద్దని మందలించారు. ఒక నాణానికి బొమ్మా, బొరుసు లాగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఉన్నాయని ఆరోపించారు. హామీలు ఇచ్చినప్పుడే రాష్ట్రంలో లంకె బిందెలు ఉన్నాయా, ఖాళీ బిందెలున్నాయా చూసుకొని ఇవ్వాలని రేవంత్‌పై రఘునందన్ రావు మండిపడ్డారు. మంగళవారం నాడు మెదక్‌లో రఘునందన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సీఎం రేవంత్‌కు రఘునందన్ రావు సవాల్ విసిరారు. 'మా ఊరికి మీరొస్తే .. మా అమ్మా, నాన్నల గడీలను నీ పేరు మీదా రిజిస్ట్రేషన్ చేయిస్తానని రేవంత్‌కు సవాల్ చేశారు. నీకు రాసిచ్చే స్క్రిప్ట్ తప్పులు రాసిస్తారు... అందుకే ఒక బుక్ రాసుకొచ్చా.. ఓపికగా



చదువుకోవాలి. మెదక్ పార్లమెంటు నియోజకవర్గానికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధుల పుస్తకం ఇస్తా. ఏ గుడికి, ఏ బడికి ఎన్ని పైసలు ఇచ్చామో ఈ బుక్‌లో ఉన్నాయి. దుబ్బాక నియోజకవర్గంలో రైతు ఉపాధి పథకం కింద రూ.230 కోట్లు ఇచ్చాం. ఎన్ని నిధులు ఇచ్చారో తెలిపే బుక్‌నీ కోరియర్‌లో పంపుతున్నా. దుబ్బాకలో ఉన్న మా గాడీలకు మీరు రావాలి.. మా అమ్మా, నాన్నా భోజనం పెట్టి పంపిస్తారు. మోదీ మెదక్‌కు ఏమిచ్చిండో.. హరీష్, రేవంత్ తెలుసుకోవాలి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ కోసం కేసీఆర్ ప్రభుత్వం హౌస్ కమిటీ వేసింది..100 రోజుల్లో నివేదిక ఇచ్చింది.. దానిని అమలు చేయాలి రేవంత్ గారు... ఎన్నికల కోడ్ అడ్డం వస్తే స్పెషల్ పర్మిషన్ తీసుకొస్తాం అని రఘునందన్ రావు అన్నారు. మిగతా రాష్ట్రాల్లో లాగా హైదరాబాద్‌లో సీఎంనీ మార్చడం బీజేపీకి తెలియదని రఘునందన్ రావు ఉద్ఘాటించారు. రూ.30 కోట్ల జన్ ధన్ ఖాతాలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓపెన్ చేశారని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేగా వద్దనుకున్న జీవన్ రెడ్డి కేంద్రమంత్రి అవుతారని రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని విమర్శించారు. మొదటి ఫలాలు, మైనార్టీలకు అందుతాయని గతంలో కాంగ్రెస్ చెప్పలేదా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్ మెడలు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే వచ్చారని.. త్వరలో పార్లమెంట్ ఎన్నికల్లో విరగ్గొడతారని రఘునందన్ రావు హెచ్చరించారు. కేటీఆర్ కరీంనగర్‌లో బండి సంజయ్ మీద పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 3 అంకెల స్థానాలు కూడా గెలవలేదని అన్నారు.

## రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు

**- డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం**

**- మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల**



**హైదరాబాద్ఏప్రిల్23:** సిఎం రేవంత్ రెడ్డి హామీలు నమ్మశక్యంగా లేవని, డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ఖజానానే నిదర్శనమని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల మల్కాజ్‌గిరి అభివృద్ధి నా భాధ్యత అంటూ ప్రజలకు హామీనిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుకకు నరం లేకుండా హామీలు ఇస్తున్నారని, ఆగస్టులో తప్పకుండా రైతు రుణమాఫీ చేస్తానంటూ నమ్మబలికిస్తున్నాడని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా తెలిసిన వాడిగా నమ్మలేకపోతున్నానని ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అనంతరం తరుణ ఎవెన్యూ గేటెడ్ కమ్యూనిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల మాట్లాడారు. లిక్కర్ పై వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షల కోట్ల నిధులు కావాలని, ఆదాయం లేకుండా ఏ విధంగా హామీలు అమలు చేస్తారో ప్రజలే ఆలోచించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎలక్షన్ ఓరియంటెడ్ తప్ప పీపుల్స్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు వికె మహేష్, తరుణ ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీ ప్రతినిధి జయకుమార్‌లతో పాటు పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లో ఆయన నాయకుల, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఎన్నికల్లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలినించాలని ఈటల కోరారు. అంతకు ముందు ఆయన స్థానికుడైన తాటికొండ పట్టాభి నివాసంలో బ్రేక్‌ఫాస్ట్?కు హాజరై పలు విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మాణిక్యారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మురళీ, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

**పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని వినతి**



**హైదరాబాద్,ఏప్రిల్23:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం తెలంగాణలోని పలు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు జోరుగా నామినేషన్లు దాఖలు చేశారు. నల్లగొండ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎకస్ నేతలు, తదితరులు ఉన్నారు.ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా ఆత్రం సక్కు రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రాజర్షి షాకు అందజేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవలక్ష్మి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంటులో తెలంగాణ హక్కుల పరిరక్షణకై బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలు బడుగు, బలహీన వర్గాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ నాయకులు అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా మాలోతు కవితరెండు నామినేషన్ దాఖలు చేశారు. ఆమె సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే వచ్చే ప్రయోజనం ఏమి లేదన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గతంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్

**బలమైన గాయాలతో వ్యక్తి మృతి**

**పెద్దపల్లి,ఏప్రిల్23:** పెద్దపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఇప్పలపల్లి శివారులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్యప్లలెకు చెందిన ఉప్పుల దేవేందర్(33)ద్విచక్ర వాహనం పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవేందర్ సోమవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్‌కి వెళ్లి స్వగ్రామమైన మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్య ప్లలెకు వస్తుండగా ఇప్పలపల్లి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఓంకార్ యాదవ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, మృతునికి భార్య జ్యోతి, కుమారుడు యశ్వంత్ ఉన్నారు. దేవేందర్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి.

## మాది ప్యాకేజీ పార్టీ కాదు..ప్రజాస్వామ్య పార్టీ

**ఇండియా కూటమి అభ్యర్థి అప్పనర్సకే ఓటేయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రచారం**

**రంపచోడవరం,ఏప్రిల్23:** ప్యాకేజీ పార్టీ కాదు-సిపిఎం ప్రజాస్వామ్య పార్టీ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గిరిజన ప్రాంత పరిరక్షణ, అభివృద్ధి కోసం ఇండియా కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పాచిపెంట.అప్పలనర్సకి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ పెద్దపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ? ప్యాకేజీ పార్టీ సిపిఎం కాదని ప్రజాస్వామ్య పార్టీ అని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ విప్లవ పార్టీ ఎర్రజెండా పార్టీ అని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.పోతురాజు, టి.సూర్యనారాయణ మాట్లాడుతూ ? కోసంగినుండి పెద్దపాడు వరకు సుమారు 8 గ్రామాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు.

# టీ20 ప్రపంచకప్ నుంచి ఇద్దరు టీమిండియా స్టార్స్ ఔట్



పురుషుల టీ20ప్రపంచ కప్ 2024 కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే టీ20 ప్రపంచకప్ జూన్ 1 నుంచి జూన్ 29 వరకు వెస్టిండీస్, యూఎస్‌లో జరగనుంది. ఈ మెగా ఈవెంట్‌కు జట్టును ప్రకటించేందుకు ఐసీసీ మే 1ని డెడ్‌లైన్‌గా నిర్ణయించింది. ఈ తేదీలోగా మొత్తం 20 దేశాలు తమ తమ జట్లను ఎంచుకోవాల్సి ఉంటుంది. అంటే త్వరలో భారత జట్టును కూడా ప్రకటించబోతున్నారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత సెలెక్టర్లు ఈ నెల చివరి తేదీ (ఏప్రిల్ 30) లేదా వచ్చే నెల మొదటి తేదీన జట్టును ఎంపిక చేసేందుకు కూర్చునే అవకాశం ఉంది. టీమ్ మీటింగ్ సందర్భంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో భారత ఆటగాళ్ల ప్రదర్శనకు కూడా ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. ఐపీఎల్‌లో ప్రదర్శన ఆధారంగానే ప్రపంచకప్ జట్టును ఎంపిక చేస్తామని టీమ్‌ఇండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా స్పష్టం చేశారు. రాబోయే టీ20 ప్రపంచకప్‌కు సిద్ధమయ్యే అవకాశం భారత ఆటగాళ్లకు లేదని ద్రవిడ్ అంగీకరించాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఐపీఎల్ పాత్ర చాలా కీలకం. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రాహుల్ కూడా టీ20 ప్రపంచ కప్ కోసం ఎంపిక రేసులో ఉన్నారు. అయితే ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఈ ఇద్దరు ఆటగాళ్ల ప్రదర్శన అంత సంతృప్తికరంగా ఉందని చెప్పక తప్పదు. హార్దిక్-రాహుల్ పీఎల్లో చాలా నెమ్మదిగా బ్యాటింగ్ చేశాడు. ఇటువంటి పరిస్థితిలో వారిద్దరూ ప్రపంచ కప్ జట్టు నుంచి తొలగించబడవచ్చు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో హార్దిక్ పాండ్యా 146.87 స్ట్రైక్ రేట్‌తో 7 ఇన్నింగ్స్‌ల్లో 141 పరుగులు మాత్రమే చేయగలిగాడు. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్‌లో ఫ్లాప్ అవ్వడమే కాదు, బంతితో కూడా అతని ప్రదర్శన పేలవంగా ఉంది. ప్రస్తుత ఐపీఎల్‌లో హార్దిక్ పేలవమైన ఎకానమీ రేట్ 11 వద్ద 4 వికెట్లు పడగొట్టాడు. కేఎల్ రాహుల్ ఏడు మ్యాచ్‌ల్లో 143 స్ట్రైక్ రేట్‌తో 286 పరుగులు చేశాడు. రాహుల్, హార్దిక్ వంటి దిగ్గజాలు వేగంగా పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్నారు. అభిషేక్ శర్మ, అభిషేక్ పోరెల్, శశాంక్ సింగ్ వంటి ఆటగాళ్లు బ్యాటింగ్‌లో రాణిస్తున్నారు. అభిషేక్ శర్మ ఈ సీజన్‌లో 215.96 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. మొదటి ఏడు మ్యాచ్‌లలో శశాంక్ స్ట్రైక్ రేట్ కూడా దాదాపు 180. కాగా, అభిషేక్ పోరెల్ 162.63 స్ట్రైక్ రేట్‌తో స్కోర్ చేశాడు. 38 ఏళ్ల దినేష్ కార్తీక్ కూడా తుఫాను బ్యాటింగ్ ద్వారా తన వాదనను వినిపించాడు. కార్తీక్ స్ట్రైక్ రేట్ దాదాపు 196గా ఉంది. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భారత జట్టు ఏ ఐసీసీ టైటిల్‌ను గెలుచుకోలేదు. 2023 సంవత్సరంలో కూడా, ఐసీసీ టైటిల్‌ను గెలుచుకోవడానికి భారత్‌కు రెండు బంగారు అవకాశాలు లభించాయి. అయితే, రెండుసార్లు ఫైనల్స్‌లో ఆస్ట్రేలియా జట్టు చేతిలో ఓడిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు టీ20 ప్రపంచకప్ 2024 ద్వారా ఈ కరువును అంతం చేసేందుకు భారత్‌కు మరో అవకాశం లభించబోతోంది. ఈసారి టీ20 ప్రపంచకప్ నాకౌట్ సహా మొత్తం 3 దశల్లో జరగనుంది. మొత్తం 20 జట్లను 5 చొప్పున 4 గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్‌లోని టాప్-2 జట్లు సూపర్-8లోకి ప్రవేశిస్తాయి. దీని తరువాత, మొత్తం 8 జట్లను 4 చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. సూపర్-8 దశలో రెండు గ్రూపుల్లోని మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌లోకి ప్రవేశిస్తాయి. సెమీ ఫైనల్ మ్యాచ్‌ల ద్వారా రెండు జట్లు ఫైనల్‌కు చేరుకుంటాయి.

# క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్

## 51వ పడిలో అడుగిడిన లిటిల్ మాస్టర్



**ముంబయి,ఏప్రిల్23:**భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్న సచిన్ టెండూల్కర్ అంటే తెలియచని వారు ఉండరు. పిన్న వయసులోనే క్రికెట్లోకి అడుగు పెట్టిన సచిన్ ఎన్నో ఉన్నత శిఖారుల అధిరోహించాడు. ఈ నెల 24తో 51వ పడిలోకి ప్రవేశించబోతున్నాడు. క్రికెట్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించి తన పేరుపై లెక్కలేనని రికార్డులు రాసుకున్న సచిన్ బర్త్ పుట్టిన రోజు అభిమానులకు చాలా ముఖ్యమైన రోజు. భారత క్రికెట్ చరిత్రలో సచిన్ లేకుండా పేజీ లేదు. సచిన్ పుట్టిన రోజు సందర్భంగా అతని గురించి అనేక ఆస్తకర విషయాల్లో కొన్ని ... ఫిబ్రవరి 1988లో సచిన్ టెండూల్కర్-వినోద్ కాంబ్లీ కలిసి 664 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పోటీ క్రికెట్‌లో ఇదే అత్యధిక భాగస్వామ్యం. ఆ మ్యాచ్‌లో సచిన్ 326 పరుగులతో అజేయంగా నిలిచాడు. నవంబరు 1989లో 16 ఏళ్ల వయసులో సచిన్ కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. అయితే తరువాత ఏడాది అంటే ఆగస్టు 14, 1990లో ఓల్డ్ మాంచెస్టర్‌లో జరిగిన టెస్టులో సచిన్ తొలి సెంచరీ నమోదు చేశాడు. 1996 వన్డే ప్రపంచకప్‌లో 523 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 24 ఫిబ్రవరి 2010లో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలో అజేయంగా 200 పరుగులు చేశాడు. దీంతో వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు.

# టీ20 టీమ్ ఇండియా కెప్టెన్సీ సంజూ శాంసన్‌కు అప్పగించాలి

## భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్



ఐపీఎల్ 2024 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు స్వదేశంలో హార్దిక్ పాండ్యా సారథ్యంలోని ముంబై ఇండియన్స్‌ను 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఆ తరువాత, భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్, సెంచరీ చేసిన ఓపెనర్ యశస్వి జైస్వాల్‌లపై ప్రశంసలు కురిపించాడు. అంతేకాదు, రోహిత్ శర్మ తర్వాత టీ20 టీమ్ ఇండియా కెప్టెన్సీని సంజూ శాంసన్‌కు అప్పగించాలని హర్భజన్ చెప్పాడు.రాజస్థాన్ విజయంలో యశస్వి జైస్వాల్ 104 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. దీని తర్వాత హర్భజన్ సింగ్ తన %శ% హ్యాండిల్‌పై ఇలా రాసుకొచ్చాడు.. 'ఫామ్ తాత్కాలికం. అయితే, క్లాస్ శాశ్వతం అనడానికి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ నిదర్శనం. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ గురించి చర్చ అవసరం లేదు. సంజూ శాంసన్‌ను టీ20 ప్రపంచకప్‌లో మాత్రమే టీమ్‌ఇండియాలో చేర్చకూడదు. నిజానికి రోహిత్ శర్మ తర్వాత టీ20 కెప్టెన్‌గా కూడా అతనే ఎంపిక చేయాలి. ఏమైనా సందేహమా???' అంటూ రాసుకొచ్చాడు.సంజు శాంసన్ గురించి మాట్లాడితే, %ఖూా% 2024 సీజన్‌లో, అతను తన బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌తో మాత్రమే కాకుండా అతని కెప్టెన్సీతో కూడా అందరినీ ఆకట్టుకున్నాడు. సంజూ జట్టు బౌలర్లపై విశ్వాసం వ్యక్తం చేస్తూ కీలక సమయంలో వారికి బంతిని అందించాడు. కెప్టెన్‌గా, రాజస్థాన్ రాయల్స్ డ్రెస్సింగ్ రూమ్ కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంచింది. సంజూ కెప్టెన్సీలో రాజస్థాన్ జట్టు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా, ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఓటమిని చవిచూసింది. దీని కారణంగా రాజస్థాన్ జట్టు గరిష్టంగా 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. %ఖూా% 2024 సీజన్‌లో ప్లేఆఫ్స్‌లోకి ప్రవేశించడానికి కేవలం ఒక విజయం దూరంలో ఉంది. ఈ సీజన్‌లో ఎనిమిది మ్యాచ్‌లు ఆడిన సంజూ 314 పరుగులు చేసిన తర్వాత కూడా టాప్-5 బ్యాట్స్‌మెన్ జాబితాలో కొనసాగుతున్నాడు. దీంతో రాజస్థాన్ జట్టు ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను గెలుచుకునేందుకు బలమైన పోటీదారుగా కనిపిస్తోంది.

# దిగ్గజాలకే సాధ్యం కాని రికార్డ్

ఐపీఎల్ 2024లో రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ దిశగా దూసుకపోతోంది. సోమవారం ముంబై ఇండియన్స్‌పై రాజస్థాన్ మరోసారి విజయం సాధించింది. దీంతో సంజూ శాంసన్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. రాజస్థాన్ సాధించిన ఈ బలమైన విజయం మధ్య మరో పెద్ద శుభవార్త వచ్చింది. అదే యశస్వి జస్వాల్ సెంచరీ. ఈ టోర్నీలో యశస్వి బ్యాట్ మౌనంగా ఉంది. గత 7 మ్యాచ్‌ల్లో అతను హాఫ్ సెంచరీ చేయలేదు. యశస్వి అత్యుత్తమ స్కోరు 39 పరుగులు. కానీ, సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో జైస్వాల్ వేరే స్థాయిలో కనిపించాడు. ఈ ఆటగాడు తుఫాను బ్యాటింగ్ చేస్తూనే సెంచరీ పూర్తి చేశాడు. జైపూర్‌లో యశస్వి జైస్వాల్ సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు. ఈ ఆటగాడు తన ఇన్నింగ్స్‌లో 7 సిక్సర్లు కొట్టాడు. ఈ ఆటగాడు 59 బంతుల్లో సెంచరీని పూర్తి చేశాడు. అతని %ఖూా% కెరీర్‌లో ఇది రెండవ సెంచరీ. ఈ సెంచరీతో యశస్వి జైస్వాల్ కూడా భారీ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో రెండు సెంచరీలు చేసిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. యశస్వి జైస్వాల్ వయసు కేవలం 22 ఏళ్లు. సెంచరీ చేసిన తర్వాత, యశస్వి జైస్వాల్ తన చివరి 7 వైఫల్యాలను ఎలా విజయంగా మార్చుకున్నాడో చెప్పాడు. తాను కేవలం బంతిని ఆడుతున్నానని, గత ఇన్నింగ్స్ వైఫల్యం తన మనసులో లేదని జైస్వాల్ అన్నాడు. తాను క్రికెట్ షాట్లపైనే దృష్టి పెట్టానని జైస్వాల్ చెప్పాడు. సీనియర్ ఆటగాళ్లు కూడా తనకు మద్దతుగా నిలిచారని చెప్పాడు. తనకు నిరంతరం అవకాశాలు ఇచ్చిన కోచ్ సంగక్కర, కెప్టెన్ సంజూ శాంసన్‌లకు కృతజ్ఞతలు తెలిపాడు. నెట్స్‌లో తాను చేసిన కష్టానికి తగిన ఫలితం దక్కిందని యశస్వి అన్నారు.

# బంగారం ధరలతో దడ

## - వరుసగా వేల్లో పెరుగుదల - స్వల్పంగా తగ్గుదల



బంగారం పేరు వింటనేనే దడ పుట్టే పరిస్థితి వచ్చింది. ఆల్‌టైమ్ రికార్డ్‌తో గోల్డ్ ధరలు పరగులు పెడుతున్నాయి. కేవలం రెండు నెలల్లోనే సుమారు రూ. 15 వేల వరకు బంగారం ధర పెరగడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, యుద్ధ వాతావరణ నేపథ్యంలో గోల్డ్ ధరలు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నాయి. ఇక ఈ ఏడాది చివర నాటికి తులం బంగారం ధర కచ్చితంగా రూ. 80 వేల వరకు చేరుకోవడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదిలా ఉంటే వరుసగా ప్రతీ రోజూ పెరుగుతూ వచ్చిన బంగారం ధరలకు గత రెండు రోజులుగా బ్రేక్‌లు పడుతున్నాయి. సోమవారం స్వల్పంగా తగ్గి బంగారం ధర మంగళవారం మరోసారి తగ్గుముఖం పట్టింది. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరల్లో బంగారం ధరలో కాస్త తగ్గుదల కనిపించింది. మరి ఈ రోజు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,690కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,830గా ఉంది. ఇక ముంబయిలో 22 క్యారెట్ల ధర రూ. 67,540, 24 క్యారెట్ల ధర రూ. 73,680 వద్ద కొనసాగుతోంది. అలాగే చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 68,440, 24 క్యారెట్ల ధర రూ. 74,660 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 67,540 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే హైదరాబాద్‌లో ఈరోజు 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,540కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడతోపాటు విశాఖపట్నంలోనూ ఇదే ధరలు కొనసాగుతున్నాయి. దిలా ఉంటే వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ఈరోజు కిలో వెండిపై రూ. 100 వరకు తగ్గింది. దీంతో ఢిల్లీతో పాటు ముంబయి, కోల్‌కతా, పుణె వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 85,400గా ఉంది. అలాగే చెన్నై, కేరళ, హైదరాబాద్, విజయావడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర అత్యధికంగా రూ. 88,900 వద్ద కొనసాగుతోంది.

# విమానంలో పిల్లలకు తల్లిదండ్రుల పక్కనే సీటు కేటాయించాలి.. ఎయిర్‌లైన్స్‌కు డీజీసీఏ ఆదేశం..!




విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. 12 సంవత్సరాల్లోపు పిల్లలకు తప్పనిసరిగా తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరి పక్కనే సీటును కేటాయించాలని ఎయిర్‌లైన్స్ కంపెనీలను కోరింది. పిల్లలు తల్లిదండ్రులు, సంరక్షకులతో ప్రయాణించిన సందర్భాల్లో చాలాసార్లు దూరంగా కూర్చోవాల్సిన పరిస్థితి వస్తోందంటూ డీజీసీఏకు అనేక ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో ఫిర్యాదులను పరిగణలోకి తీసుకున్న డీజీసీఏ.. తల్లిదండ్రుల్లో ఇద్దరిలో ఎవరో ఒకరి వద్ద కూర్చునే అవకాశం ఉంటే ప్రయాణం సజావుగా సాగుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నది.అలాగే, పిల్లలకు తల్లిదండ్రుల్లో ఎవరి పక్కన సీటును కేటాయిస్తే.. ఆ విషయాన్ని రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించింది. దాంతో పాటు మరికొన్ని రూల్స్‌ను సైతం డీజీసీఏ మార్చింది. ప్రిఫరెన్షియల్ సీటింగ్ గురించి ప్రస్తావించింది. విమానం బయలుదేరే సమయం వరకు చెకిన్ కోసం ఏ సీటునూ ఎంచుకోని ప్రయాణికులకు ఆటోమెటిక్‌గా సీటును కేటాయించే నిబంధనను సవరించింది. జీరో బ్యాగేజీ ఛార్జీలు, భోజనం, స్నాక్, డ్రింక్ ఛార్జీలు, సంగీత వాయిద్యాల క్యారేజ్ కోసం ఛార్జీలను పెంచుకునేందుకు షెడ్యూల్ చేసిన విమానయాన సంస్థలకు అనుమతి ఇచ్చింది. ట్రాన్స్‌పోర్ట్ సర్క్యులర్‌లో డీజీసీఏ పేర్కొంది.

# తేలిగ్గా ఫోటోలూ వీడియోల షేరింగ్ కోసం వాట్సాప్ కొత్త ఫీచర్.. నెట్ వర్క్ లేకున్నా పంపొచ్చు..!




ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ 'వాట్సాప్' తన ప్లాట్ ఫామ్‌ను ఆల్ ఇన్ వన్ సేవలకు కేంద్రంగా రూపొందించడానికి కసరత్తు చేస్తున్నది. అందుకోసం అనుక్షణం తన కస్టమర్లకు కొత్త ఫీచర్లు అందుబాటులోకి తెస్తున్నది. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫీచర్ తెచ్చిన వాట్సాప్.. తాజాగా ఇంటర్నెట్ లేకున్నా ఫోటోలు, వీడియోలు, ఫైల్స్ షేర్ చేసే సౌకర్యం అందుబాటులోకి తేనున్నది. అంటే ఇక ముందు నెట్‌వర్క్‌తో సంబంధం లేకుండా వాట్సాప్ ద్వారా ఇతరులకు డాక్యుమెంట్లు షేర్ చేయొచ్చు. నెట్ వర్క్ లేకున్నా బ్లూటూత్ సాయంతో షేర్ ఇట్, నియర్ బై షేర్ వంటి యాప్స్ ద్వారా ఫోటోలు, సినిమాలు పంపుతారు. ఇదే సేవలు వాట్సాప్ అందుబాటులోకి తెస్తున్నది. అదే జరిగితే ఫోటోలు, వీడియోలు, కీలక డాక్యుమెంట్లు పంపడానికి మరో యాప్ వాడాల్సిన అవసరం లేదు. అంతే కాదు.. మరింత వేగంగా, సురక్షితంగా డాక్యుమెంట్లను పంపడానికి ఈ ఫీచర్ ఉపయోగ పడతుంది. వాట్సాప్ యూజర్లు ఈ ఫీచర్ ఎనేబుల్ చేసుకోవాలంట వాట్సాప్ సిస్టమ్ ఫైల్, ఫోటోల గ్యాలరీ యాక్సెస్ వంటి పర్మిషన్లు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ ఫీచర్ ప్రయోగాత్మకంగా బీటా యూజర్లు పరీక్షిస్తున్నారు. త్వరలో వాట్సాప్ యూజర్లందరికీ వినియోగంలోకి రానున్నది. ఇక చాట్ లిస్టులో ఫేవరెట్ అనే ఆప్షన్ కూడా వాట్సాప్ జోడించబోతున్నది. ఇందులో మీకు ఇష్టమైన వ్యక్తులను చేర్చుకుంటే, నిత్యం మీరు చాట్ చేసే వారి కోసం, నచ్చిన వారి కాంటాక్ట్స్ కోసం వెతుక్కోవాల్సిన అవసరంలేదు. ఈ ఫీచర్ కూడా టెస్టింగ్ దశలోనే ఉంది. త్వరలో బీటా యూజర్లకు అందుబాటులోకి వస్తుందని వాబీటా తెలిపింది.

# ఐటెల్ నుంచి మరో బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్ ఐటెల్ ఎస్24.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐటెల్.. తాజాగా మరో బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్ ఐటెల్ ఎస్24 ఫోన్‌ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఈ స్మార్ట్ ఫోన్‌లో మీడియాటెక్ హెలియో జీ91 ఎస్వోసీ చిప్ సెట్, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, డైనమిక్ బార్, 108-మెగా పిక్సెల్ రేర్ కెమెరా యూనిట్, వర్చువల్ ర్యామ్ పెంచడానికి మెమొరీ ఫ్యుషన్ టెక్నాలజీ ఉంటాయి. ఐటెల్ ఎస్24 ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,999 లకు లభిస్తుంది. ఈ ఫోన్ డాన్ వైట్, స్టారీ బ్లాక్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటది. ఈ ఫోన్ కొనుగోలు చేసిన వారికి రూ.999 విలువైన ఐటెల్ 42 స్మార్ట్ వాచ్ ఉచితంగా ఇస్తారు. ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ అమెజాన్ ద్వారా ఈ ఫోన్లను విక్రయిస్తారు. ఈ నెలాఖరులో రిటైల్ షాపుల్లో అందుబాటులో ఉంటాయి.ఐటెల్ ఎస్24 ఫోన్ ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఐటెల్ ఓఎస్ 13 వర్షన్ మీద పని చేస్తుంది. 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.6 అంగుళాల హెచ్డీం (720ఐ1612 పిక్సెల్స్) స్క్రీన్ డిస్ ప్లేతో వస్తుంది. 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ఫోన్ మీడియాటెక్ హెలియో జీ91 ఎస్వోసీ చిప్ సెట్ కలిగి ఉంటది. మెమొరీ ఫ్యుషన్ టెక్నాలజీతో వర్చువల్‌గా 16 జీబీ ర్యామ్ వరకూ పెంచుకోవచ్చు.ఐటెల్ ఎస్24 ఫోన్ డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్ తో వస్తుంది. క్యూవీజీఏ డెప్త్ సెన్సర్ కెమెరాతోపాటు 108-మెగా పిక్సెల్ శాంసంగ్ హెచ్ఎం6 ఐసోసెల్ సెన్సర్ విత్ ఎలక్ట్రానిక్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఈఐఎస్) సపోర్ట్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది.బ్యాటరీ చార్జింగ్, ఇన్ కమింగ్ కాల్ అలర్ట్స్ వంటి డిస్ ప్లే నోటిఫికేషన్ల కోసం డైనమిక్ బార్ ఫీచర్ జత చేశారు. డ్యుయల్ డీటీఎస్ స్పీకర్లు, బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్, వై-ఫై, బ్లూటూత్, జీపీఎస్, 4జీ, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. 18 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది.

# కల్కిలో అశ్వత్థామగా అమితాబ్



మహాభారతంలోని ఒక పాత్ర అశ్వత్థామ. సప్త చిరంజీవులుగా పేరుగాంచిన అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశు రాముడులలో అతను ఒకడు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ఇందులో ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా కనిపించనున్నట్లు తెలుపుతూ ఆయన పాత్రను పరిచయం చేసింది. శరీరంపై గాయాలతో, చిరిగిన వస్త్రాలు కట్టుకుని అమితాబ్ కనిపించారు. ఒక షాట్లో యంగ్ అమితాబ్ నుదుటిపై మణి కనిపిస్తుంది. 'ద్వాపర యుగం నుంచి దశావతారం కోసం ఎదురు చూస్తున్నా. ద్రోణాచార్య తనయుడు అశ్వత్థామని..' అని అమితాబ్ చెప్పడంతో ఇంతకీ ఎవరాయన అని నెటిజన్లు గూగుల్లో తెగ వెతికేస్తున్నారు. శ్రీకృష్ణుడు అతనికి ఇచ్చిన శాపం ఏంటన్న ఆసక్తి నెలకొంది. పాండవులు, కౌరవులకు గురువైన ద్రోణుని ఏకైక కుమారుడు అశ్వత్థామ. అతడి తల్లి కృపి. ద్రోణుడి తపస్సుకు మెచ్చి, శివుని వరం వల్ల అతడు నుదుటిపై మణితో జన్మిస్తాడు. ఆ మణి ప్రభావం కారణం ఇతర మానవులతో పోలిస్తే, ఆకలి, దప్పుల నుంచి రక్షణ పొందగలడు. అర్జునుడితో సమానంగా ధనుర్విద్యలో నైపుణ్యం సాధిస్తాడు.ద్రోణాచార్యుడు పాండవ సైన్యంపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడుతున్న సమయంలో ఎదురుగా వచ్చిన ధర్మరాజు 'అశ్వత్థామ హతః..' అని గట్టిగా చెప్పి.. 'కుంజరః' అని నెమ్మదిగా అంటాడు. తన కుమారుడే మరణించాడనుకుని ద్రోణాచార్యుడు యుద్ధంలో అస్త్ర సన్యాసం చేస్తాడు. ఇదే అదనుగా భావించిన దృష్టద్యుమ్నుడు ద్రోణాచార్యుడిని చంపేస్తాడు. ఆ తర్వాత జరిగిన యుద్ధంలో కర్ణ దుర్యోధనాదులు, ఇతర కౌరవ సైన్యాన్ని మట్టుబెట్టి మహాభారత యుద్ధంలో పాండవులు విజయం సాధిస్తారు. తండ్రి మరణం, స్నేహితులైన కౌరవులు నశించడం సహించలేకపోయిన అశ్వత్థామ తీవ్ర కోపంతో తన తండ్రి అనుగ్రహించిన బ్రహ్మ శిరోనామకాస్త్రాన్ని 'అపాండవీయం అవుగాక' అని ప్రయోగిస్తాడు. పోటీగా అర్జునుడు కూడా అదే అస్త్రాన్ని ప్రయోగిస్తాడు. పెద్దల సూచన మేరకు అర్జునుడు తన అస్త్రాన్ని వెనక్కి తీసుకుంటాడు. అశ్వత్థామ ప్రయోగంతో ఉత్తర గర్భం విచ్ఛినమవుతుంది. అశ్వత్థామ కుటిల బుద్ధికి కోపోద్రిక్తుడైన శ్రీకృష్ణుడు అతడి తలపై ఉన్న సహజ మణిని తీసి శపిస్తాడు. 'ఒంటి నుంచి రక్తం కారుతూ దుర్గంధంతో, ఆహారం దొరక్క మండిపోతున్న శరీరంతో ఈ భూమ్మీదే తిరుగు' అని పేర్కొంటాడు. బ్రహ్మశిరోనామకాస్త్ర ప్రయోగం వల్ల ఉత్తర గర్భంలో మరణించిన శిశువును కృష్ణుడు తన యోగమాయతో ప్రాణంపోసి బతికిస్తాడు. ఆ బిడ్డ పుట్టిన తర్వాత ప్రతి ఒక్కరినీ పరీక్షగా చూస్తుండటంతో అతడికి పరీక్షిత్ అని పేరు పెడతారు. 'కల్కి'లో అమితాబ్ అశ్వత్థామగా కనిపిస్తుండటంతో ఆ పాత్రపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో దీపికా పదుకొణె, కమల్హాసన్, దిశా పటానీ, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైజయంతీ మూవీస్ బ్యానర్పై ఈ చిత్రం రూ.600 కోట్ల భారీ బ్జడెట్తో రూపొందుతోంది.

# 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల



స్నేహితులైన టాలీవుడ్ హీరోలు అల్లరి నరేశ్,నాని 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల వేడుకలో సందడి చేశారు. నరేశ్ హీరోగా నూతన దర్శకుడు మల్లి అంకం తెరకెక్కించిన చిత్రమిది. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్లో నిర్వహించిన ఈవెంట్కు నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నరేశ్ ఎక్కువగా తన చిత్రాల ఈవెంట్లకు నన్ను రమ్మని అడగడు. ఈ సినిమాకి పిలిచాడంటే అది తన మనసుకు ఎంత దగ్గరైందో అర్థమైంది. ఈ సినిమా టైటిల్తోనూ తనకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. నరేశ్ని కామెడీ నుంచి కాస్త బ్రేక్ తీసుకోమని ఒకానొక సమయంలో పట్టుబట్టా. తను ప్రతిభావంతుడు. అలాంటివాడు విభిన్న నేపథ్య కథల్లో నటిస్తే బాగుంటుందనే ఉద్దేశంతోనే అలా చెప్పా. కానీ, ఇప్పుడు ఈ సినిమా ట్రైలర్ చూశాక 'ఇతడి కామెడీని నేను మిస్ అయ్యానా?' అని అనిపించింది. ఇతర జానర్ చిత్రాల మధ్యలో హాస్య ప్రధాన సినిమాలు ప్లాన్ చేసుకో అని నాని నరేశ్కు సూచించారు. అభిమానులు 'జెర్సీ' సీక్వెల్ గురించి అడగ్గా.. 'జెర్సీలో నా పాత్ర పూర్తయింది కదా. జెర్సీ 2 ఎవరితో చేస్తారో చేసుకోండి' అంటూ నవ్వులు పూయించారు. నరేశ్ మాట్లాడుతూ.. అన్ని విభాగాల వారు కష్టపడి, ఇష్టపడి చేసిన సినిమా ఇది. చాలాకాలం తర్వాత కామెడీ ఫిల్మ్తో మీ ముందుకొస్తున్నా. ఈ వేసవిలో మిమ్మల్ని తప్పకుండా నవ్విస్తా అని అన్నారు. 'సుడిగాడు' సీక్వెల్ వచ్చే ఏడాదిలో విడుదలయ్యే అవకాశాలున్నాయని చెప్పారు.

# ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్లో జై హనుమాన్




తేజ సజ్జ కీలక పాత్రలో ప్రశాంత్వర్మ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హీరో ఫిల్మ్ 'హను-మాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు ఈ మూవీకి కొనసాగింపుగా 'జై హనుమాన్' రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తవగా, త్వరలోనే ఈ మూవీ సెట్స్పైకి వెళ్లనుంది. మంగళవారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'జై హనుమాన్' మూవీని ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్లో వచ్చే ప్రతీ సినిమానూ ఐమ్యాక్స్ 3డీ వెర్షన్లోనే తీసుకురానున్నట్లు తెలిపారు. నిప్పులు కక్కుతున్న డ్రాగన్ ఎదురుగా హనుమాన్ నిలబడి ఉన్న పోస్టర్ను పంచుకున్నారు. ఇప్పటివరకూ చైనా మూవీలకే పరిమితమైన డ్రాగన్ కాన్సెప్ట్ ఇప్పుడు ఇండియా సినిమాలోనూ అలరించనుంది. మరోవైపు సీక్వెల్లో నటించే నటీనటుల ఎంపిక పక్రియను కూడా ప్రశాంత్వర్మ వేగవంతం చేశారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్న చిత్రం కావడంతో బాలీవుడ్కు చెందిన పలువురు నటీనటుల పేర్లను పరిశీలిస్తున్నారు. 'హను-మాన్' పూర్తిగా బడ్జెట్ పరిమితుల మధ్య తీసినా క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఇంత తక్కువ బ్జడెట్ అద్భుతమైన అవుట్పుట్ ఇచ్చారంటూ విమర్శకులు సైతం టీమ్ను మెచ్చుకున్నారు. రాబోయే 'జై హనుమాన్'కు ఆ ఇబ్బంది లేదు. దీంతో తొలి భాగాన్ని మించి ఉండేలా సినిమా తీయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అదే సమయంలో భారతీయ ప్రేక్షకులకు చక్కటి సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులోభాగంగానే ఐమ్యాక్స్ 3డీ వెర్షన్ కాన్సెప్ట్ను తీసుకొచ్చారు. తాజా ప్రకటనతో సీక్వెల్పై మరిన్ని అంచనాలు పెరిగాయి.

# 'డబుల్ ఇస్మార్ట్' ఆలస్యానికి ఎవరు కారణం ?



'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి హీరో రామ్ కారణమని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టి కూర్చున్నాడని, కొద్ది రోజులుగా నెట్టింట వార్తలు హల్చల్ చేస్తున్నాయి. రామ్ ఇలా చేశాడా అంటూ..ప్రస్తుతం టాలీవుడ్లో ఇదే హాట్ టాపిక్గా మారింది. రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఎంతటి భారీ విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇండస్ట్రీ, ట్రేడ్ వర్గాలు ఆ స్థాయి విజయం సాధిస్తుందని ఊహించలేదు. దర్శకుడు పూరి జగన్నాథ్ 'టెంపర్' తర్వాత తీసిన ఏ సినిమా కూడా సరిగా ఆడలేదు. టెంపర్ తర్వాత వరుస ఫ్లాపులు ఉన్నా, అతని కమిట్మెంట్ మీద రామ్ నమ్మకం ఉంచారు. అయితే అతని నమ్మకం వమ్ము కాలేదు. ఇస్మార్ శంకర్తో రామ్కి బ్లాక్బస్టర్ ఇచ్చారు. ఆ తర్వాత 'లైగర్'తో పూరి భారీ డిజాస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. అయినా రామ్ అతనితో సినిమా చెయ్యడానికి రెడీ అయ్యారు. 'ఇస్మార్ట్ శంకర్'కు కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' మొదలుపెట్టారు. టాలీవుడ్లో సినిమా ప్రారంభం రోజే విడుదల తేదీ ప్రకటించే ఏకైక దర్శకుడు పూరి. అత్యంత వేగంగా సినిమా పూర్తి చేసే ఆయన ఈ చిత్రాన్ని పూర్తి చేయడానికి చాలా టైమ్ తీసుకుంటున్నారు. అయితే అందుకు కారణం రామ్ అని రూమర్స్ మొదలయ్యాయి. 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి రామ్ రీజన్ అని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే అసలు విషయం అది కాదని, మ్యాటర్ వేరే ఉందని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'కు ఇంత రెమ్యూనరేషన్ అని ముందు మాట్లాడుకున్నా హీరోకి టోకెన్ అడ్వాన్స్ తప్ప ఇంకేమీ ఇవ్వలేదని సమాచారం. అయినా డబ్బుల కోసం చూడకుండా రామ్ షూటింగ్ దాదాపుగా పూర్తి చేశారు. నిర్మాతలపై భారం తగ్గించడానికి ప్రాఫిట్ షేరింగ్ బేసిస్ మీద 'డబుల్ ఇస్మార్ట్' చెయ్యడానికి అంగీకరించాడట. ఇది అసలు మ్యాటర్ అని ఇన్సై డ్ వర్గాల నుంచీ సమాచారం.అయితే షూటింగ్ ఆగడానికి వేరే కారణాలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్ అంత బాగోలేదు. డిజిటల్, శాటిలైట్ రైట్స్ ఊపు ఇంతకు ముందు ఉన్నట్లు ఇప్పుడు లేదు. ఎలక్షన్స్ సమయం కావడంతో ఫైనాన్స్ కాస్త కష్టంగా మారింది. అందువల్ల, షూటింగ్ ఆగిందని యూనిట్ సభ్యుల నుంచి సమాచారం.

# త్రినాథరావు దర్శకత్వంలో సందీప్ కిషన్




'ఊరిపేరు భైరవకోన' చిత్రంతో ఇటీవలే మంచి విజయాన్ని అందుకున్నారు హీరో సందీప్కిషన్. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్లో పెట్టాడు. ఇప్పటికే ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్జే దర్శకత్వంలో 'వైబ్' అనే సినిమా చేస్తున్న సందీప్ తాజాగా మరో సినిమాను పట్టాలెక్కించాడు. దర్శకుడు త్రినాథరావు దర్శకత్వంలో సందీప్కిషన్ 30వ సినిమాను ప్రారంభించాడు. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్ట్ మంగళవారం హైదరాబాద్లో ప్రారంభమైంది. ఈ ప్రాజెక్ట్ ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ క్లాప్నివ్వగా, విజయ్ కనకమేడల కెమెరా స్విఛాన్ చేశారు. అనిల్ సుంకర గౌరవ దర్శకత్వం వహించారు. 30వ సినిమాగా రూపొందనున్న ఈ చిత్రానికి రాజేశ్ దండా నిర్మాత. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రూపొందనున్న ఈ చిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, కథనం, మాటలు అందిస్తున్నారు. త్రినాథరావు నక్కిన, ప్రసన్నకుమార్ బెజవాడ కాంబినేషన్లో పలు విజయవంతమైన సినిమాలు వచ్చిన విషయం తెలిసిందే. సందీప్ ఇందులో డిఫరెంట్ కేరక్టర్లో కనిపించనున్నారని, అత్యున్నత సాంకేతిక విలువలతో భారీ స్థాయిలో ఈ చిత్రం రూపొందనున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఏకే ఎంటర్టైన్మెంట్స్, హాస్యమూవీస్ బ్యానర్లు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

# ఢిల్లీ ఫైల్స్ ప్రకటన చేసిన వివేక్ అగ్నిహోత్రి



వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వచ్చిన 'ది కశ్మీర్ ఫైల్స్' ఎంతగా సంచలనం సృష్టించింతో తెలిసిందే! ప్రస్తుతం ఆయన మరో సంచలనానికి తెరదీస్తూ 'ది దిల్లీ ఫైల్స్'ను ప్రకటించారు. దీనిపై ఆయన తాజా అప్డేట్ ఇచ్చారు. 'ది దిల్లీ ఫైల్స్' ఈ ఏడాదిలో సెట్స్ మీదకెళ్లనుందని చెప్పారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు వస్తుందని వెల్లడించారు. అయితే ఈ చిత్రంలో పెద్దస్టార్స్ ఎవరూ ఉండరని, కంటెంట్ మాత్రం ఈ చిత్రానికి పెద్ద అని ఆయన వ్యాఖ్యానించారు. ఇంకా వివేక్ మాట్లాడుతూ 'కొన్ని సంవత్సరాల నుంచి నేను ఎవరూ చెప్పలేని కథలను ప్రపంచం కళ్లకు కట్టినట్లు చూపించడం మొదలుపెట్టాను. వాటిలో మొదటిది 'ది తాష్కంట్ ఫైల్స్'.. ఇది విమర్శకుల ప్రశంసలు అందుకుంది. రెండోది 'ది కశ్మీర్గ్ ÷ల్స్' ఈ సినిమా. అది ఎంతగా సంచలనం సృ?ష్టించిందో తెలిసిందే! అదే రూట్లో నా నుంచి వస్తున్న మూడో చిత్రం 'ది దిల్లీ ఫైల్స్. భావోద్వేగం ఉన్న ప్రతి ఒక్కరికీ ఈచిత్రం కనెక్ట్ అవుతుంది. అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రానికి కూడా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు' అని అన్నారు. ప్రస్తుతం వివేక్ నవల ఆధారంగా తెరకెక్కుతున్న 'పర్వ'తో బిజీగా ఉన్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మహాభారతం ఆధారంగా మూడు భాగాలుగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అల్లు అర్జున్పై పొన్నప్ప ప్రశంసలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పై కన్నడ నటుడు తారక్ పొన్నప్ప ప్రశంసలు కురిపించారు. 'కేజీఎఫ్'తో గుర్తింపు తెచ్చుకున్న ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'పుష్ప2'లో కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. బన్నీతో కలిసి నటించిన అనుభవాన్ని ఈ సందర్భంగా షేర్ చేసుకున్నారు.'పుష్ప ది రూల్'లో నాకు అల్లుఅర్జున్ తో యాక్షన్ సన్నివేశాలున్నాయి. గతంలో స్టంట్స్ చేసిన అనుభవం నాకు లేదు. ఫైట్ సీక్వెన్స్ చేసేటప్పుడు ఆయన ఎన్నో కొత్త విషయాలను చెప్పారు. స్క్రీన్క పై నిపించే విధానంలో పలు సలహాలు ఇచ్చారు. బాడీ పొజిషన్స్ గురించి చెప్పారు. ఆయనకు డ్యాన్స్, స్టంట్స్పై ఉన్న అద్భుతమైన పరిజ్ఞానం చూసి ఆశ్చర్యపోయాను. ఆయన గొప్ప నటుడు' అని కితాబిచ్చారు. 'పుష్ప: ది రైజ్'కి పాన ఇండియా స్థాయి సూపర్హిట్ కావడంతో దానికి కొనసాగింపుగా తెరకెక్కుతున్న 'పుష్ప: ది రూల్'పై మరింత దృష్టి పెట్టారు సుకుమార్ టీమ్. మొదటి భాగాన్ని మించి ఈ చిత్రం ఉండాలని ఆహర్నిశలు కష్టపడుతున్నారు. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, అనసూయ, సునీల్ కీలక పాత్రధారులు. ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది.

# హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన చిరు

మెగాస్టార్ చిరంజీవికి హనుమంతుడు అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొణిదెల శివ శంకర వరప్రసాద్ గా ఉన్న అతడి పేరుని హనుమన్ మీద ఇష్టంతో చిరంజీవిగా మార్చుకున్నాడు. అయితే నేడు హనుమాన్ జయంతి ఈ సందర్భంగా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా మెగాస్టార్ కూడా హనుమ జన్మదినం పురస్కరించుకుని తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాడు.



Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com